# పతాకం న్యూస్

APTEL/25/A2082

PATHAKAM NEWS TELEGU DAILY // తెలుగు దినపత్రిక

సంపుటి : 01 | సంచిక : 116 | విశాఖపట్నం | 27-1-2026 మంగళవారం | చీఫ్ ఎడిటర్ : శ్రీనివాస్ లెక్కల | పేజీలు: 8 | వెల: రూ.5/-

Volume : 01 | Issue : 116 | VISAKHAPATNAM | 27-1-2026 TUESDAY | CHIEF EDITOR: SRINIVAS LEKKALA | Pages:8 | Rate: Rs.5/-

Visakhapatnam, Srikakulam, Allurisitarama, Rajamahendravaram, Vijayawada, Tirupati, Anathapuram



రిపోర్టర్లు కావలెను

పతాకం న్యూస్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు శ్రీకాకుళం, పాడేరు, గోదావరి జిల్లాలు తో పాటు ఆంధ్రప్రదేశ్‌లో గల రాయలసీమ, జిల్లాలో జిల్లా రిపోర్టర్స్ కావలెను.


అనుభవం ఉన్న వారికి మొదట ప్రాధాన్యత ఇవ్వబడును.

ప్రతి వార్త ఉన్నది ఉన్నట్టుగా రాసి చూపిద్దాం రండి...

ఆఫీస్ ఇంఛార్జ్ : ఎల్.కృష్ణ రావు

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

9516171797, 9491286902





## దేవదాయశాఖ భూములకు కన్నం వేసిన

# శ్రీ కవిత ఆగ్రో ఫార్మ్

- శ్రీ కవిత ఆగ్రో ఫామ్ అధినేత వెంకట అప్పారావుపై కేసు!
- కోట్లాది రూపాయలు విలువు చేసే భూములు దోచుకున్న టిడిపి నేతలు, పాస్ బుక్కులు చేయించి అమ్మేసిన గజదొంగలు.
- అసలు సూత్రధారి పాత్రధారి ఆనాటి ఎమ్మార్వో కృష్ణ కిషోర్
- 2007,2008,2009లో దేవరాపల్లి మండల ఎమ్మార్వో కృష్ణ కిషోర్ అండతో రెచ్చిపోయిన ఆనాటి కాంగ్రెస్,టిడిపి నేతలు
- దేవదాయశాఖ భూములో చెట్లు నరికితే అరెస్టు చేయిస్తా ఎండోమెంట్ అధికారులు.
- చెట్లు నరికితే కోర్టు ధిక్కరణ కింద కేసు నమోదు చేస్తాం దేవరాపల్లి ఎస్సై.
- 23 ఎకరాల15 సెంటుల దేవదాయ శాఖ భూమిని అమ్మేసిన భూ దొంగలు
- మారేపల్లి గ్రామానికి చెందిన ఆవుగడ్డ కుటుంబం శ్రీ రామాలయానికి ఇచ్చిన భూమిని అమ్ముకున్న తారువ గ్రామస్తులు
- సర్వేనెంబర్ 115లో 23 ఎకరాల 15 సెంట్లు భూమి దేవదాయ శాఖ చెందినదే
- ప్రభుత్వ రికార్డులో శ్రీరామాలయం భూమి
- లక్షలాది రూపాయలు ముడుపులు తీసుకొని పాసుబుక్కులు ఇచ్చేసిన కృష్ణ కిషోర్ ఎమ్మార్వో
- టిడిపి నేతలు అండదండలతోటే దేవదాయ శాఖ భూమికి కన్నం
- నాలుగు రెవెన్యూ గ్రామాలు మధ్య ఉన్నా దేవదాయ శాఖ భూమి
- అసలు సూత్రధారులు పాత్రధారులు టిడిపి నేతలు ఆనాటి కాంగ్రెస్ నేతలే
- ప్రభుత్వ భూములు కాపాడవలసిన అధికారులే అసలు సిసలు భూ దొంగలు
- కోట్లాది రూపాయలు విలువ చేసే దేవదాయ శాఖ భూమికి కన్నం వేసింది తారువ గ్రామానికి చెందిన అల్లు వారు కుటుంబం
- ముగ్గురు చేతులు మారినట్టు అనుమానం

(పతాకం మేజర్ న్యూస్)



IN THE HIGH COURT OF ANDHRA PRADESH AT AMARAVATI

W.P.No. 26804 of 2023

BETWEEN:

M/s Sree Kavitha Agri Farms
Rep. by its Managing Partner,
D.Venkata Appa Rao,
D.No.15-1-63/A,
Seetarama Nagar Colony,
Bhadrachalam, Telangana.

... Petitioner

And

1. State of Andhra Pradesh
Rep. by its Principal Secretary,
Endowments Department,
Secretariat, Velagapudi,
Amaravathi.

2. The Commissioner,
Endowments Department,
Gollapudi, Vijayawada.

3. District Endowments Officer
Endowments Department,
Anakapalli.

4. State of Andhra Pradesh
Rep. by its Principal Secretary,
Stamps and Registration Department,
Secretariat, Velagapudi,
Amaravathi.

5. Deputy Inspector General of Registration and Stamps,
Registration Department,
Vijayawada.

6. The District Registrar
Registration Department,
Anakapalli.







నాలుగు గ్రామాల రెవిన్యూ మధ్యలో ఉన్న కొట్లాది రూపాయలు విలువచేసే దేవదాయ శాఖ భూమికి కన్నం వేసింది ఈ పాలకులే. దేవరాపల్లి మండలం,మారేపల్లి గ్రామ రెవిన్యూలో సర్వేనెంబర్ 115లో 23 ఎకరాల 15 సెంట్లు భూమిని గతంలో అవుగడ్డ అనే ఇంటి పేరుతో కుటుంబం అంతా కలిసి 23 ఎకరాల 15 సెంట్లు భూమిని శ్రీ రామాలయంకు దానం చేసారు. మారేపల్లి గ్రామానికి చెందిన ఆవుగడ్డ కుటుంబ పెద్ద దానం చేసిన భూమిని తారువ గ్రామానికి చెందిన అల్లు కుటుంబం దేవదాయ శాఖ భూములో దున్నుకొని పంటలు పండించుకునేవారు, ఆ దేవదాయ శాఖకి దానం చేసిన భూములో తారువ గ్రామానికి చెందిన వాళ్లు పండించుకొని పలాశయం తిని మళ్ళీ ఆ భూములు మళ్ళీ దేవదాయ శాఖకి అప్పజెప్పాలి.. కాని అప్పజెప్పకుండా దొంగ చాటుగా అల్లు వారు కుటంబ సభ్యులు అంతా కలిసి అంటే (టీడీపీ నాయకులు), ఆనాటి కృష్ణ కిషోర్ ఎమ్మార్వోగా ఉన్నప్పుడు లక్షలాది రూపాయలు ముడుపులు తీసుకొని ఆ భూముల్ని అల్లు వారి పేరు మీద పాస్ బుక్కులు చేసి ఇచ్చిశారు. అక్కడ మొదలైనటువంటి సమస్య, దేవదాయ శాఖ భూమికి అసలు ఆధ్యుడు,బాధ్యులు ఒకపక్క తారువ గ్రామానికి చెందిన అల్లు వారి కుటుంబం అయితే, లక్షలాది రూపాయలు ముడుపులు తీసుకొని ఈ భూమికి పాస్ బుక్కులు చేయించి దేవుడు సొమ్ముని కోట్లాది రూపాయలు విలువచేసే భూమికి కన్నం వేసింది ఆ ఇద్దరు. ప్రభుత్వములో ప్రభుత్వ భూములు కాపాడవలసినటువంటి అధికారి అయితే, మరో పక్క తారువ గ్రామానికి చెందిన అల్లు వారి కుటుంబం చేసినటువంటి అఘాత్యం, ఈరోజు దేవదాయ శాఖ భూములు అమ్ముకొని కోట్లాది రూపాయలు విలువ చేసే ఈ భూములుకి కన్నం వేసింది ముమ్మాటికీ టిడిపి నేతలు ఆనాటి కాంగ్రెస్ నేతలే. టిడిపి నాయకులు చెప్పినవన్నీ శ్రీరంగనీతులుగా చెప్పుకునే టీడీపీ నేతలు దేవరాపల్లి మండలంలోని ఒకపక్క ప్రభుత్వ భూములు మరో పక్క దేవదాయ శాఖ భూములు మరియు ఇరిగేషన్ భూములను సైతం దోచుకున్నటువంటి ఈ దొంగలు కొన్ని వందలాది ఎకరాలు భూములు అన్యాక్రాంతం చేశారంటే పార్టీల పేరు చెప్పుకొని నాయకులు పేరు చెప్పుకొని, నా వెనక మంత్రులు ఉన్నారు.. ఎమ్మెల్యేలు ఉన్నారు అని బెదిరించి మరి ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం చేసిన ఏమి చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న దేవదాయశాఖ అధికారులు.. మరోపక్క ఇరిగేషన్ అధికారులు మరియు రెవెన్యూ అధికారులు. అల్లు వారి కుటుంబం నుంచి ఆ భూమిని అమ్మేసిన అనవాళ్లు దగ్గర నుండి వేరే వాళ్ళకి 2015లో అమ్మేసిన దాఖలాలు ఉన్నాయి. ఆ సమయంలో రెండోసారి అమ్మినప్పుడు ఆ సమయంలో ఉన్న నాగరాజు అనే ఎమ్మార్వో మళ్లీ రెండోసారి పాస్ బుక్కులు ఇచ్చేనట్టు తెలిసిన విషయమే.

ఈ దేవదాయ శాఖ భూములు ఆనుకొని కొన్ని జిరాయితీ భూములు రైతుల దగ్గర కొన్న శ్రీ కవిత ఆగ్రో ఫార్మ్స్ అధినేత వెంకట అప్పారావు. అప్పుడు మొదలైన అసలు సిసలు దేవదాయ శాఖకి దానం చేసిన భూములు ఎక్కడికెళ్లాయని మారేపల్లి గ్రామానికి చెందిన ఆవు గడ్డ కుటుంబీకులు ఆరా తీసినప్పుడు అక్కడ అసలు నిజాలు బయటపడ్డాయి. దేవదాయశాఖ భూములు ఏలా అమ్మేసారో అర్ధం కావటం లేదు అని ఆనాడు దేవదాయ శాఖకి ఫిర్యాదు కూడా చేశారంట ఆవు గడ్డ కుటుంబీకులు. ప్రభుత్వ రికార్డులులో దేవదాయ శాఖ భూమికి సంబంధించినటువంటి శ్రీ రామాలయం పేరు మీద భూమి ఉన్నట్టు రికార్డులో ఉంది, కానీ కళ్ళు మూసుకొని ఆనాడు కృష్ణ కిషోర్ దగ్గర నుంచి నాగరాజు ఎమ్మార్వో వరకు ఇద్దరూ లక్షలాది రూపాయలు ముడుపులు తీసుకొని దేవదాయ శాఖ భూములును కాపాడవలసినటువంటి అధికారులే కన్నం వేసి మరి కోట్లాది రూపాయలు విలువ చేసే దేవదాయశాఖ భూములకి పాసుబుక్కులు ఇచ్చి ధార దత్తం చేశారు. కొన్ని లక్షలాది రూపాయలు చేతులు మారాకే ఇవన్ని చేశారని తెలిసిన విషమమే. ఈ దేవదాయ శాఖ భూములో ఎండోమెంట్ భూములు అని అధికారుల స్వయంగా ఫిర్యాదు చేసి కోర్టులో కేసు వేసినారు, వెంటనే శ్రీ కవిత ఆగ్రో ఫామ్స్ అధినేత వెంకట అప్పారావు కూడా కోర్టులో రిట్ పిటిషన్ వేసి ఈ భూమి నాది అని కోర్టుకు వెళ్లినాడు, అయితే కోర్టులో ఎటువంటి తీర్పు వెళ్ళవడక ముందే దేవదాయశాఖ భూములో ఉన్న సరుగుడు, ఒకపక్క చిరుగంధం మొక్కలను నరికి వేసి లారీలతో సరుకును అమ్మటానికి పంపిస్తున్న సమయంలో సీపీఎం నేత వెంకన్నకు తెలిసి వెంటనే ఎండోమెంట్ అధికారులు ఫిర్యాదు చేశారు. అయినా సరే పట్టిపట్టనట్టు వ్యవహరిస్తున్న అధికారులు మరియు కోర్టులో కేసు ఉంటుండగా ఇది కోర్టు ధిక్కారణ కింద వచ్చిన, కోర్టు నుంచి ఎటువంటి తీర్పు ఇవ్వకపోయినా దేవదాయ శాఖలో పండించిన పంటను అమ్ముకునే హక్కు లేకపోయినా దర్జాగా అమ్మిస్తున్న వెంకట అప్పారావుపై కఠిన చర్యలు తీసుకోవాలని వెంకన్న కోరుతున్నారు.


(తరువతి సంచికలో భయంకరమైన నిజాలు)

పతాకం న్యూస్
APTEL/25/A2082
PATHAKAM NEWS TELEGU DAILY
తెలుగు దినపత్రిక

# సంపాదకీయం

## పేదరికం

ప్రపంచవ్యాప్తంగా ఎన్నో దేశాలతో పాటు భారత్‌నూ పట్టి పీడిస్తోన్న భూతం పేదరికం. 147కోట్ల దేశ జనాభాలో నేటికీ 28 శాతం మంది పేదరికంలోనే మగ్గుతున్నారని ఇటీవలి అనేక నివేదికలు వెల్లడిస్తున్నాయి. భారత్ జిలుగు వెలుగుల గురించి మనం వినని రోజంటూ వుండదు. 'ఇండియా ఈజ్? నాట్ పూర్. ఇండియన్స్ ఆర్ పూర్' అనేవారట మాజీ రక్షణమంత్రి కృష్ణమీనన్. భారత్ పేద దేశం కాదని, భారతీయులే పేదవారని ఆయన అభిప్రాయం. పేదరికం ఎంతటి సామాజిక రుగ్మత అంటే- అది మనిషిని సహజ హక్కులను, జీవితానందాలను పరాయీకరించి, లోలోపలి నుంచి ధ్వంసం చేస్తుంటుంది. ఆ ఊబి నుంచి బయటపడే అవకాశం లేక ఆత్మహత్యే శరణ్యమన్న ధోరణిలోకి నెట్టివేస్తుంది. దేశంలో గతేడాది 1.7లక్షలకు పైగా ఆత్మహత్యలు నమోదయ్యాయి. వాటిలో 40శాతం పేదరికం, సంబంధిత కారణాలే ప్రధానమైనవి. 'పేదరికం అత్యంత హింసాత్మకమైనది, అది జీవితాలను నాశనం చేస్తుంది' అంటారు నెల్సన్ మండేలా. దీనికి తాజా ఉదాహరణే పార్వతీపురం మన్యం జిల్లాలో ఆత్మహత్యకు పాల్పడిన ఓ దళిత కుటుంబం. పేదరికం, ఆర్థిక ఇబ్బందులే దీనికి కారణం. ఓ నిరుపేద వృద్ధురాలు ఆస్పత్రిలో చనిపోతే... చెత్త తీసుకెళ్లే రిక్షాలో మృతదేహాన్ని తరలించిన హృదయ విదారక ఘటన కూడా ఇదే జిల్లాలో గత నెల చోటు చేసుకుంది. ఆకలి, జీవన ఒత్తిళ్లు ఒక కుటుంబాన్ని ఎలా నిస్తేజంగా మార్చు తాయో, నిశ్శబ్దంగా వారి ప్రాణాలనే ఎలా మింగేస్తున్నాయో... ఈ ఆత్మహత్యలు ధ్రువీకరిస్తున్నాయి. 'పాత ప్రపంచం మరణిస్తూ... కొత్త ప్రపంచం జనిస్తున్న ఈ సంధి కాలంలో రాక్షసులు రాజ్యమేలుతున్నారు' అని వందేళ్ల క్రితం అన్న ఆంటోనియో గ్రాంసీ మాటల ప్రాసంగికత నేటికీ వర్తిస్తుంది. దేశంలో పేదరికం గణనీయంగా తగ్గిందని ప్రపంచబ్యాంక్, మోడీ ప్రభుత్వం గొప్పగా చెబుతున్నప్పటికీ వాస్తవిత మరో విధంగా వుంది. 'ప్రస్తుత కాలం భారతీయ మహా కుబే రులకు స్వర్ణయుగంగా మారింది' అని 2026 అంతర్జాతీయ అసమానతల నివేదిక చెబుతోంది. అంతేకాదు... బ్రిటీష్ పాలన నాటికంటే ఆర్థిక అసమానతలు తీవ్రంగా పెరిగాయని కూడా ఈ నివేదిక వెల్లడించింది. దేశ సంపదలో సగానికి పైగా సంపద కేవలం 10శాతం మంది కుబేరుల దగ్గర పోగుబడిందని 'బ్లూమ్? వెంచర్స్?' అనే పెట్టుబడుల సంస్థ నివేదించింది. మేడిపండు చూడు మేలిమై వుండు' అన్న చందంగా మోడీ పాలనలో రూపాయి విలువ చరిత్రలో కనివిని ఎరుగనంత పతనావస్థకు దిగజారింది. పేదలు మరింత పేదలు కావడానికి, మధ్య తరగతి వర్గం పేదరికంలోకి జారిపోవడానికి ప్రధానకారణం... వ్యవసాయ క్షీణత, నిరుద్యోగం, విద్య, వైద్యం అత్యంత ఖరీదైనవిగా మారడం అని నిపుణులు చెబుతున్నారు. ప్రపంచ ఆకలి సూచీ-2025లో భారత్? 102వ స్థానంలో నిలవడం ఆందోళన కలిగించే విషయం. ఈ గణాంకాలు దేశంలోని పేదరికానికి అద్దం పడుతున్నాయి. కొద్దిమందిగా వున్న కార్పొరేట్లకు లక్షల కోట్ల రాయితీలిస్తున్న మోడీ ప్రభుత్వం- సంక్షేమ పథకాలను కుదించడమో లేదా రద్దు చేయడమో చేస్తున్నారు. గ్రామీణ పేదలకు పని హక్కుగా వున్న గ్రామీణ ఉపాధి పథకాన్ని రద్దు చేయడంతో మరింత ఆకలి కేకలు పెరుగుతాయి. అభివృద్ధి చెందుతున్న భారత్ వంటి దేశాల్లో ఆర్థిక అసమానతలు, నిరుద్యోగం, సామాజిక సమస్యలు పేదరికానికి కారణమౌతున్నాయి. ఇవి ఒకదానితో ఒకటి ముడిపడి వుంటాయి. గత కొన్ని దశాబ్దాలుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదరిక నిర్మూలనకు అనేక ప్రణాళికలు రూపొందిస్తున్నా... వాటి ఫలాలు, ఫలితాలు పేదలకు చేరడంలేదు. అట్టడుగు వర్గాలు, పేదలు... పేదరికం ఊబిలో కూరుకుపోతునే వున్నారు. సంపన్నుల ఆదాయం రెట్టింపవుతూనే వుంది. ఫోర్బ్స్ ఇండియా లెక్క ప్రకారం... దేశంలోని టాప్?-25 బిలియనీర్ల సంపద సగటున దేశవ్యాప్తంగా వున్న పేదల సంపదకన్నా అనేక రెట్లు ఎక్కువ. 'సమాజం ఎంత సంపద సృష్టించిందన్నదే కాదు, ఆ సంపద అవకాశాలను ఎంత న్యాయంగా పంచిందన్నదే సమాజాన్ని అంచనా వేసే ప్రమాణం' అంటారు ప్రముఖ ఆర్థికవేత్త అమర్త్యసేన్. ఇలాంటి సంక్షోభ సమయంలోనూ 'తీవ్ర పేదరిక రహిత రాష్ట్రం'గా కేరళ నిలవడం విశేషంగా చెప్పాలి. 'కాలే కడుపుకు గరిటెడు గంజి/ జారే సిగ్గుకు మూరెడు పాతా/ ఎల్లర కందే చల్లని రోజులు/ వెలిసే విధమును వెదకండీ' అంటాడు రాయప్రోలు. దేశంలో సృష్టించబడుతోన్న సంపద పేదలకు చెందాలి. అందుకు అవసరమైన మార్గాలను వెదకాలి. దీనికి కావాల్సింది... కేవలం చిత్తశుద్ధి మాత్రమే.

# అమరావతిలో తొలిసారిగా రిపబ్లిక్ డే వేడుకలు





- **జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన గవర్నర్**
- **పాల్గొన్న చంద్రబాబు, పవన్, లోకేశ్**
- **రాష్ట్ర ప్రగతిని చాటేలా 22శకటాల ప్రదర్శన**

**అమరావతి, పతాకం న్యూస్:** రాజధాని అమరావతి వేదికగా ప్రభుత్వం తొలిసారిగా గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించింది. హైకోర్టు సమీపంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మైదానంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి. సభా ప్రాంగణం వద్ద గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేశ్‌లు స్వాగతం పలికారు. గవర్నర్ జాతీయ జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. పెరేడ్‌లో పాల్గొన్న 11దళాల నుంచి గవర్నర్ గౌరవ వందనం స్వీకరించారు. రాష్ట్ర ప్రగతిని చాటేలా 22శకటాలను ప్రదర్శించారు. వివిధ దళాల మార్చ్‌ఫాస్ట్ ఆకట్టుకుంది. గణతంత్ర వేడుకలు తిలకించేందుకు రాజధాని రైతులు వివిధ పాఠశాలల విద్యార్థులు పెద్దఎత్తున హాజరయ్యారు. సవాళ్లను ఎదుర్కొంటూ ప్రభుత్వం ధృఢమైన సంకల్పంతో స్థిరత్వాన్ని పునరుద్ధరించడానికి, విశ్వాసాన్ని తిరిగి నిర్మించడానికి కృషి చేస్తోందని గవర్నర్ అబ్దుల్ నజీర్ అన్నారు. నేటి వేడుక చరిత్రాత్మకమన్న ఆయన తొలిసారిగా ఆంధ్రప్రదేశ్ ప్రజల రాజధాని అమరావతిలో జాతీయజెండా ఎగురవేస్తున్నామన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా మన రాష్ట్రం స్పష్టమైన దిశ లేకుండా నిలిచిపోయిందని చెప్పారు. రాజధాని నిర్మాణం ఆగిపోవడంతో ఆర్థిక విశ్వాసం దెబ్బతిందన్నారు. పాలనలో కొనసాగింపుల లేమి పెట్టుబడిదారుల నమ్మకాన్ని తగ్గించి ఆర్థిక స్థిరత్వాన్ని బలహీనపరిచిందని వ్యాఖ్యానించారు. రాష్ట్రాన్ని బలపరుస్తూ దాని భవిష్యత్తును సమృద్ధిగా తీర్చిదిద్దుతున్న ప్రతి ఒక్కరితో ఈ శుభక్షణాన్ని పంచుకోవడం గర్వకారణమన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలే ప్రగతికి శిల్పులు అని వ్యాఖ్యానించారు. ఈ ప్రయాణం సులభం కాదన్న గవర్నర్, వీటి ఫలితాలు ఇప్పుడు స్పష్టంగా కనిపిస్తున్నాయన్నారు. ప్రాజెక్టులు ముందుకు సాగుతున్నాయని, సంస్థలు తిరిగి బలపడుతున్నాయని, ప్రజల విశ్వాసం మళ్లీ స్థాపితమవుతోందని చెప్పారు. పునరుద్ధరణ మార్పు ప్రయాణం ప్రారంభమైందన్నారు. ఈ దిశను మరింత స్పష్టంగా ముందుకు తీసుకెళ్లేందుకు, ప్రభుత్వం స్వర్ణ ఆంధ్ర-2047 కార్యాచరణను ఒక స్పష్టమైన దృష్టిలో స్థిరపరిచిందని వెల్లడించారు. భారత స్వాతంత్ర్య శతాబ్ది నాటికి, బలమైన, సమగ్ర, ప్రపంచ స్థాయిలో పోటీతత్వం గల రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. సవాలు నుంచి మరింత బలంగా ఎదుగుతున్న ఆంధ్రప్రదేశ్?: పాలన కాలానుగుణంగా మారాలి అనేది ప్రభుత్వ సిద్ధాంతమని గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ తెలిపారు. వేగం, పారదర్శకతే ఇప్పుడు సేవల అందింపులో కొత్త ప్రమాణాలు అని చెప్పారు. సాంకేతికత ద్వారా, సహాయం, సమాచారం, న్యాయం పౌరులకు క్షణాల్లో చేరేలా తాము వ్యవస్థను తీర్చిదిద్దుతుని, దీనినే 'వేగవంతమైన పాలన'- స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్? అని పిలుస్తున్నట్లు వెల్లడించారు. 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా, ప్రజాస్వామ్యాన్ని మాత్రమే కాదని, ప్రతి సవాలు నుంచి మరింత బలంగా ఎదుగుతున్న ఆంధ్రప్రదేశ్ ఆత్మవిశ్వాసాన్ని కూడా మనం వేడుకగా జరుపుకుంటున్నామని చెప్పారు. గణతంత్రాన్ని తీర్చిదిద్దిన కలలు నేడు కూడా మనకు మార్గదర్శకాలని వివరించారు. ప్రతి పౌరుడికి గౌరవం, అవకాశాలు, న్యాయం చేస్తామని స్పష్టం చేశారు. కలసికట్టుగా ఆరోగ్య, ఆనంద, సౌభాగ్య ఆంధ్రప్రదేశ్‌ను నిర్మిద్దామన్నారు. స్వర్ణ ఆంధ్ర దిశగా ముందుకు సాగుతున్న ఈ ప్రయాణంలో, ప్రతి గ్రామం సుభిక్షంగా, ప్రతి పట్టణం చైతన్యవంతంగా, ప్రతి నగరం సుస్థిరంగా ఎదిగే రాష్ట్రాన్ని మనం నిర్మిద్దామని పిలుపునిచ్చారు.

## భారత సైనిక శక్తి చాటేలా, రక్షణలో ఆత్మనిర్భరతకు అద్దంపట్టేలా రిపబ్లిక్ పరేడ్- ఈసారి హైలెట్స్ ఇవే!



**న్యూఢిల్లీ, పతాకం న్యూస్ :** భారత సైనిక శక్తి చాటేలా, రక్షణలో ఆత్మనిర్భరతకు ప్రతీకగా ఈసారి జరిగిన గణతంత్ర దినోత్సవ కవాతు నిలిచింది. ఇప్పటి వరకు చూసిన రిపబ్లిక్ డే పరేడ్‌లకు భిన్నంగా, 77వ గణతంత్ర దినోత్సవ కవాతు ప్రత్యేకతను సంతరించుకొన్నది. తొలిసారి భారత సైన్యం ప్రవేశపెట్టిన ఫేజ్?డ్ బ్యాటిల్ అరే ఫార్మాట్, గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రదర్శించిన త్రివిధ దళాల సంయుక్త ఆపరేషన్ టేబ్లో ఆపరేషన్ సిందూర్, మొదటిసారిగా ప్రజల ముందుకు వచ్చిన హైపర్‌సోనిక్ గ్లైడ్ మిసైల్ నమూనాలు, ఆటోనమస్ రోబోటిక్ సిస్టమ్స్, స్వార్మ్ డ్రోన్లు ఇలా ఒకటేమిటి ఈ ఏడాది పరేడ్‌లో చాలా ప్రత్యేకతలు ఉన్నాయి. దేశ రక్షణలో భారత్ ఎంత వేగంగా ఆధునికీకరణ దిశగా ముందుకెళ్తుందో, ఆత్మనిర్భర్ భారత్ కల ఎలా నిజమవుతోందో పరేడ్ ఘనంగా చాటిచెప్పింది. సైనిక శక్తి, త్రివిధ దళాల ఐక్యత, సాంస్కృతిక వైభవం ఒకే వేదికపై కలిసిన ఈ వేడుక దేశ ప్రజల్లో నూతనోత్తాజాన్ని నింపింది. దిల్లీలోని కర్తవ్యపథ్ వేదికగా జరిగిన ఈ పరేడ్?ను కోట్లాది మంది టీవీ, డిజిటల్ వేదికల ద్వారా వీక్షించారు. పరేడ్?కు లెఫ్టినెంట్ జనరల్ భవ్నిష్ కుమార్ నాయకత్వం వహించగా, మేజర్ జనరల్ నవ్రాజ్ ధిల్లన్ రెండో కమాండర్?గా వ్యవహరించారు. సైనిక బాండ్ల గర్జన, జాతీయ గీతాల నాదం మధ్య ప్రారంభమైన కవాతు దేశభక్తి భావాన్ని ఉప్పొంగించింది. ఈ ఏడాది పరేడ్‌లో అత్యంతకీలక ఆకర్షణగా నిలిచింది ఫేజ్?డ్ బ్యాటిల్ అరే ఫార్మాట్. ఇప్పటివరకు ఎప్పుడూ రిపబ్లిక్ డే వేదికపై చూడని విధంగా యుద్ధ భూమిలో జరిగే ప్రతి దశను వరుసగా చూపించే విధానాన్ని భారత సైన్యం తొలిసారి ప్రవేశపెట్టింది. గూఢచర్యం, శత్రు కదలికల గమనించడం, రికానిసెన్స్ నుంచి మొదలై, ప్రధాన దాడి, రక్షణ చర్యలు, మద్దతు వ్యవస్థల వరకూ యుద్ధ క్రమాన్ని ప్రత్యక్షంగా ప్రదర్శించారు. ఆధునిక యుద్ధానికి భారత సైన్యం పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉందన్న సందేశం ఈ ఫార్మాట్ ద్వారా దేశానికి స్పష్టంగా వెళ్లింది. ఫేజ్డ్ బ్యాటిల్ అరేలో భాగంగా భైరవ్ లైట్ కమాండో బటాలియన్ తొలిసారి పరేడ్‌లో పాల్గొంది. వీరితో పాటు స్పెషల్ ఫోర్సెస్ వాహనాలు, రోబోటిక్ డాగ్స్, అన్‌మ్యాన్డ్ గ్రౌండ్ వెహికల్స్ ప్రజలను ఆశ్చర్యపరిచాయి. నిగ్రహ, భైరవ్, భువిరక్ష, కృష్ణ వంటి ఆటోనమస్ సిస్టమ్స్ తొలిసారి ప్రజల ముందుకు రావడం ప్రత్యేకంగా నిలిచింది. యుద్ధ రంగంలో మానవ జోక్యం తగ్గించి, టెక్నాలజీ కీలక పాత్ర పోషించబోతోందన్న సంకేతాన్ని ఇవి స్పష్టంగా చూపించాయి.స్వార్మ్ డ్రోన్లు, టెథర్డ్ డ్రోన్లు, హైబ్రిడ్ యూఏవీలు, లోయిటరింగ్ మునిషన్స్ డ్రోన్ శక్తిని ఈ స్థాయిలో ఒకేసారి ప్రజల ముందు ప్రదర్శించడం ఇదే తొలిసారి. హారోప్, మినీ హార్పీ, స్కై స్ట్రైకర్, పీస్ కీపర్ వంటి లోయిటరింగ్ ఆయుధాలు యుద్ధ రంగంలో గేమ్ ఛేంజర్‌గా మారుతున్నాయన్న విషయాన్ని ఈ ప్రదర్శన తెలియజేసింది. విక్టరీ త్రూ జాయింట్‌నెస్. ఆర్మీ, నేవీ, ఎయిర్?ఫోర్స్ సంయుక్త ఆపరేషన్‌ను రిపబ్లిక్ డే వేదికపై తొలిసారి ఆవిష్కరించారు. గగనతల దాడులు, నౌకాదళ విన్యాసాలు, భూసేన దాడులు ఒకే దృశ్యంలో చూపిస్తూ త్రిసేవల ఐక్యతను శకటం ఘనంగా ప్రతిబింబించింది. మహిళలతో కూడిన ఇండియన్ కోస్ట్ గార్డ్ బృందం పాల్గొనడం మరో ప్రత్యేకత. డీఆర్‌డీఓ ప్రదర్శన ఈసారి అందరి దృష్టిని ఆకర్షించింది. మాక్ 10 వేగంతో దూసుకెళ్లే హైపర్?సోనిక్ గ్లైడ్ మిసైల్, లాంగ్ రేంజ్ యాంటీ షిప్ మిసైల్ నమూనాలు తొలిసారి ప్రజల ముందుకు వచ్చాయి. భారత్ హైపర్‌సోనిక్ టెక్నాలజీలోకి అడుగుపెట్టిందన్న సంకేతాన్ని ఈ ప్రదర్శన స్పష్టంగా ఇచ్చింది.

## గణతంత్ర వేడుకల్లో ఆకట్టుకున్న శకటాల ప్రదర్శన











# గొరగుమ్మి గ్రామంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**గంగవరం, పతాకం న్యూస్:** పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గం గంగవరం మండలం లక్కొండ పంచాయతీకి చెందిన గొరగుమ్మి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుక సందర్భంగా స్వాతంత్ర సమరయోధులు మహాత్మా గాంధీజీ,డా బి ఆర్ అంబేద్కర్ చిత్ర పటాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం స్కూల్ విద్యా కమిటీ చైర్మన్ కె రాజారెడ్డి జాతీయ జెండాను ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 77వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ప్రతి ఒక్కరూ రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా నడుచుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి పౌరుడు రాజ్యాంగ విలువలను పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్ మాస్టర్ వెంకన్న దొర, ఉపాధ్యాయురాలు అచ్చియమ్మ, వైస్ చైర్మన్ టి కమలావతి, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు పార్టీ నాయకులు కే రమేష్, కోసూరి అప్పారావు రెడ్డి తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా గణతంత్ర వేడుకలు





**అనకాపల్లి, పతాకం న్యూస్:** అనకాపల్లి జిల్లా దేవరాపల్లి మండలం కాశీపురం గ్రామంలో గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా గణతంత్ర వేడుకలు జరిగాయి, ఈ వేడుకలకు టిడిపి మండల మాజీ అధ్యక్షుడు చిటిమరెడ్డి సూర్యనారాయణ హాజరై దేవరాపల్లి మండల ప్రజలందరికీ ప్రజాస్వామ్య దేశంలో గణతంత్ర రాజ్యాంగం అవతరించిన శుభ దినోత్సవ దేశ ప్రజలతో పాటు మా దేవరాపల్లి మండల ప్రజలందరికీ రిపబ్లిక్ డే శుభాకాంక్షలు తెలియజేస్తూ మనల్ని మనం పాలించుకునేందుకు రూపొందించుకున్న రాజ్యాంగం అమలులో వచ్చిన రోజు ఘనంగా జరుపుకొని వచ్చే తరాలకి ఈ రాజ్యాంగం పాంచాలి అని ప్రజాస్వామ్యబద్ధంగా ముందుకు వెళ్లే రీతిలో ప్రజాస్వామ్యాన్ని కాపాడేటట్టు ముందుకు సాగాలి అని మనస్ఫూర్తిగా కోరుకుంటూ రిపబ్లిక్ డే శుభాకాంక్షలు తెలియజేస్తూ కాశీపురం గ్రామములో పుట్టిన ఊరులో జరుపుకోవడం ఎంతో శుభదాయకమని చిటిమరెడ్డి సూర్యనారాయణ అన్నారు.

## పేదల ఆకలి తీర్చే అన్నపూర్ణ అక్షయపాత్ర కార్యక్రమం: విజయ్



**నర్సీపట్నం, పతాకం న్యూస్:** అన్నపూర్ణ అక్షయపాత్ర ఆధ్వర్యంలో స్థానిక మరిడి మహాలక్ష్మి అమ్మవారి ఆలయం వద్ద ప్రతి సోమవారం నిర్వహించే అన్నదాన కార్యక్రమంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన స్వయంగా అన్నప్రసాదాన్ని వడ్డించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, గత కొన్నేళ్లుగా ఎటువంటి ఆటంకాలు లేకుండా అన్నదాన కార్యక్రమం కొనసాగుతుండడం అభినందనీయమని అన్నారు. పేదల ఆకలి తీర్చే ఈ బృహత్తర కార్యక్రమాన్ని అన్నపూర్ణ అక్షయపాత్ర ద్వారా నిర్వహించడం ఎంతో సంతృప్తినిస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టెన్త్‌లో శత శాతం ఉత్తీర్ణత సాధించాలి

**అనకాపల్లి, పతాకం న్యూస్:** పదవ తరగతి పరీక్షలకు సంబంధించి వంద రోజుల యాక్షన్ ప్లాన్ పక్కాగా అమలు చేయాలని అనకాపల్లి జిల్లా విద్యాశాఖాధికారి గిడ్డి అప్పారావునాయుడు స్పష్టం చేశారు. స్థానిక మెయిన్‌రోడ్డులోని జీవీఎంసీ ప్రధాన ఉన్నత పాఠశాలలో జరుగుతున్న క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనకాపల్లి జిల్లాలో పదవ తరగతిలో శతశాతం ఉత్తీర్ణత సాధించి రాష్ట్రంలోనే జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలని సూచించారు. ఈ క్లస్టర్ సమావేశంలో అజెండా ప్రకారం నేర్చుకున్న అంశాలను స్కూల్‌లో టీచర్లు పక్కాగా అమలు చేయాలన్నారు. ప్రైమరీ స్కూల్‌కు సంబంధించి జీఎఫ్‌ఎల్‌ఎన్ 75 రోజుల యాక్షన్ ప్లాన్ అన్ని పాఠశాలల్లో పక్కాగా అమలు చేయాలని, పాఠశాలల్లో ప్రవేశాల పెంపునకు ఇప్పటి నుంచే ప్రయత్నాలు చేయాలన్నారు. పాఠశాలల్లో ఉన్న విద్యార్థులు మధ్యలో డ్రాప్ అవుట్ కాకుండా చూడాలన్నారు.

## అట్టహాసంగా గణతంత్ర
# దినోత్సవ వేడుకలు





- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్
- పాల్గొన్న ఎమ్మెల్యేలు గణబాబు, విష్ణుకుమార్ రాజు, సీపీ, జీవీఎంసీ కమిషనర్, జేసీ
- కలెక్టర్ చేతుల మీదుగా 498 మంది ఉద్యోగులకు ప్రతిభా పురస్కారాల ప్రదానం
- సంక్షేమ, అభివృద్ధి పథకాల తాలూక స్టాళ్ల ఏర్పాటు, 13,113 మందికి రూ.809.15 కోట్లు అందజేత

**విశాఖపట్నం, పతాకం న్యూస్:** విశాఖపట్నం పోలీస్ ప?ండ్ మైదానంలో సోమవారం నిర్వహించిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. స్వాంతత్ర్య సమరయోధులు, పద్మ అవార్డుల విజేతలు, రాజకీయ ప్రముఖులు, న్యాయ, పరిపాలనా అధికారులు వేడుకల్లో భాగస్వామ్యం కాగా.. జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు. కార్యక్రమంలో భాగంగా ముందుగా పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీతో కలిసి జిల్లా కలెక్టర్ ఓపెన్ టాప్ వాహనంపై మైదానాన్ని సందర్శించారు. అనంతరం పండ్ కమాండర్ సారథ్యంలో మార్చ్ ఫాస్ట్ మొదలు కాగా పోలీస్ సిబ్బంది, ఎన్.సి.సి. క్యాడెట్లు కవాతు నిర్వహించారు. వారి నుంచి కలెక్టర్, వేదికపై ఆశీనులైన ఇతర అతిథులు గౌరవ వందనం స్వీకరించారు. శాంతికి చిహ్నం, జాతి సమైక్యతను చాటి చెబుతూ జిల్లా కలెక్టర్, పోలీసు అధికారులు జాతీయ జెండా రంగులతో కూడిన బెలూన్లను గాలిలోకి ఎగురవేశారు. అనంతరం జిల్లా ప్రగతి విశేషాలను వివరిస్తూ కలెక్టర్ అభివృద్ధి నివేదికను చదివి వినిపించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా వివిధ పాఠశాలల విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరించాయి. ఆద్యంతం దేశభక్తిని, దేశ సమగ్రతను చాటి చెప్పాయి. దేశభక్తి గీతాలతో.. గేయాలతో.. నృత్యాలతో విద్యార్థినీ, విద్యార్థులు అందరినీ అలరించారు. నడుపూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులచే జయహో జానకి అనే గేయ నృత్య ప్రదర్శనతో ప్రారంభమైన సాంస్కృతిక కార్యక్రమాలు సభికులను ఆసాంతం అలరింపజేశాయి. సంఘటనం ఒక యజ్ఞం అంటూ మేఘాద్రి గెడ్డ డా. బి.ఆర్. అంబేద్కర్ గురుకులం విద్యార్థులు, ఏ దేశమేగినా అంటూ మధురువాడ సన్ స్కూల్ విద్యార్థులు, జయ భారత జనని అంటూ తగరపువలస కేథరిన్ పాఠశాల విద్యార్థులు, ఖూబ్ నహీ ఫర్ జష్న్ యే భారత్ అంటూ విశాఖ వ్యాలీ పాఠశాల విద్యార్థులు, నెత్తురు మరిగితే ఎత్తర జెండా అంటూ పద్మనాభం కేజీబీవీ విద్యార్థులు, దేశ రంగీలా పేరుతో సేక్రడ్ హార్ట్ ఉన్నత పాఠశాల విద్యార్థులు, యే వతన్, వతన్ అంటూ జిల్లాలోని ఎనిమిది పాఠశాలలకు చెందిన 440 మంది సాంస్కృతిక ప్రదర్శనల్లో పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రతిబింబించేలా జిల్లాలోని వివిధ శాఖల ఆధ్వర్యంలోని ప్రగతిని తెలియజేస్తూ ఎనిమిది శకటాల ప్రదర్శన నిర్వహించారు. స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ విశాఖ లక్ష్యాలను తెలుపుతూ జీవీఎంసీ, భవిష్యత్తు విశాఖ కొరకై సుస్థిరమైన మౌలిక వసతుల అభివృద్ధి, శాఖాపరమైన కార్యకలాలను మేళవిస్తూ వీఎంఆర్డీఏ, దీపం పథకం ఫలాలను వివరిస్తూ ప్రజా పంపిణీ వ్యవస్థ విభాగం, నా ఆరోగ్యం - నా హక్కు అనే అంశంతో వైద్యారోగ్య శాఖ, మన ఇల్లు.. మన గౌరవం పేరుతో గృహ నిర్మాణ శాఖ, ఐటీ కంపెనీల రాక... కేటాయింపులను వివరిస్తూ ఏపీఐఐసీ, మహిళా సాధికారతను ప్రతిబింబిస్తూ స్త్రీ, శిశు సంక్షేమ శాఖ, నైపుణ్య విలువలతో అభివృద్ధి.. సమగ్రాభివృద్ధి నినాదంతో సమగ్ర శిక్ష, పాఠశాల విద్యాశాఖలు శకటాలను ప్రదర్శించాయి. ఆయా విభాగాల అధికారులు, సిబ్బంది కవాతు నిర్వహించి అందరినీ ఆకట్టుకున్నారు. సంబంధిత ఏర్పాట్లను ఇన్ ఛార్జి అధికారి అయిన సాంఘిక సంక్షేమ శాఖ డీడీ పర్యవేక్షించారు.

ఏ సంక్షేమ పథకాలను, ప్రయోజనాలను వివరిస్తూ డీఆర్డీఏ, జీవీఎంసీ-యూసీడీ, సమగ్ర శిక్షా, పశుసంవర్ధక శాఖ, వ్యవసాయ, ఉద్యాన శాఖలు, ఏపీఎంఐపీ, డ్వామా, మత్స్యశాఖ, బీసీ, ఎస్సీ కార్పొరేషన్, బీసీ వెల్ఫేర్, సోషల్ వెల్ఫేర్ ఆధ్వర్యంలో స్టాళ్లు ఏర్పాటు చేశారు. స్టాళ్లను సందర్శించిన జిల్లా కలెక్టర్ వివిధ సంక్షేమ పథకాల కింద 13,113 మందికి రూ.809.15 కోట్ల నగదు ప్రోత్సాహకాలను అందజేశారు. కార్యక్రమంలో భాగంగా 498 మంది ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు ఇచ్చారు.

## ఉత్తమ పురస్కార్ అవార్డు గ్రహీత దేవరాపల్లి మండల పరిషత్ కార్యాలయ పరిపాలన అధికారి డివి లక్ష్మీనారాయణ



**దేవరాపల్లి, పతాకం న్యూస్:** మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పనిచేస్తున్న మండల పరిపాలన అధికారి డివి లక్ష్మీనారాయణ సేవలను గుర్తించి కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ పురస్కార అవార్డు లభించింది. ఈఅవార్డు వచ్చినందుకు మండల కార్యాలయంలో పనిచేస్తున్న ఉద్యోగులందురు ప్రత్యేక అభినందనలు తెలియచేస్తున్నాము, మీరు చేసిన సేవలు అమోగం అని తోటి ఉద్యోగులు కొనియాడారు.

## డ్రైనేజీ వ్యవస్థ లేక ఇబ్బందులు పడుతున్న ఎస్ రామన్నపాలెం గ్రామ ప్రజలు



**దేవీపట్నం, పతాకం న్యూస్ :** పోలవరం జిల్లా,రంపచోడవరం నియోజకవర్గం దేవిపట్నం మండలం శరభవరం పంచాయతీ, ఎస్ రామన్నపాలెం,గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ లేక చాలా ఇబ్బందులకు గురవుతున్నారని ఆ గ్రామ ప్రజలు తమ ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో ప్రతి ఇంటికి కుళాయిలు ఉన్నాయి కానీ వాడినటువంటి నీరు బయటికి వెళ్ళే మార్గం లేక అంగన్వాడి బిల్డింగ్ మరియు రామాలయం వద్ద నీరు నిల్వ ఉండిపోవడం జరుగుతుందని అదేవిధంగా అంగన్వాడి కేంద్రం సమీపంలో మురుగు నీరు నిల్వ ఉండటం వల్ల పిల్లలు అక్కడే ఆటలు ఆడుకోవడం జరుగుతుంది.వారు ఆటలు ఆడుకున్న ఆటవస్తువులు ఆ మురుగు నీటిలో వెళ్ళటం వల్ల పిల్లలు వారి చేతులతో ఆ ఆటవస్తువులను తీసుకుని అవే చేతులను శుభ్రం చేసుకోకుండా నోటిలో పెట్టుకోవడం మరియు దోమలు క్రిమి కీటకాలు ధాటికి అనారోగ్యాల పాలవుతున్నారని గ్రామస్తులు తెలిపారు. పిల్లల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని మా గ్రామానికి డ్రైనేజీ వ్యవస్థ నిర్మించాలని దీనికి సంబంధిత అధికారులు మరియు ప్రజాప్రతినిధులు స్పందించి మా సమస్యను పరిష్కరించాలని ఎస్ రామన్నపాలెం గ్రామ ప్రజలు తెలిపారు.

## రైతుల పొంత రోడ్డు పనులకు శ్రీకారం



**గొలుగొండ, పతాకం న్యూస్:** రైతుల దశాబ్దాల కష్టాలను తీరుస్తూ గొలుగొండ మండలం పుత్తడి గైరం పేట గ్రామంలో పొంత రోడ్డు అభివృద్ధి పనులకు ఘనంగా శ్రీకారం చుట్టారు. రథ సప్తమి పర్వదినాన్ని పురస్కరించుకుని, గ్రామ సర్పంచ్ పత్తి రమణ,వార్డు సభ్యులు మరియు రైతులు కలిసి ఈ పనులకు ముహూర్తం నిర్వహించారు. గ్రామంలోని రైతు భరోసా కేంద్రం (ఆర్బీకే) నుండి పెద్ద చెరువు మీదుగా తలుపులమ్మ కొండ వైపు వెళ్లే రైతుల పొంత రోడ్డు మార్గం ప్రస్తుతం తుప్పలతో నిండిపోయి రాకపోకలకు ఇబ్బందిగా మారింది. ఈ నేపథ్యంలో, ఉపాధి హామీ పథకం కింద మట్టి పనులు చేపట్టేందుకు నిర్ణయించారు. ఇందులో భాగంగా ముందుగా రోడ్డుకు ఇరువైపులా ఉన్న తుప్పలను నరికివేసి, పొంత రోడ్డును సర్వే చేయించి అభివృద్ధి చేయనున్నారు. పొలాలకు వెళ్లే దారి సుగమం కానుండటంతో స్థానిక రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రథసప్తమి వంటి శుభదినాన ఈ పనులు ప్రారంభించడం సంతోషకరమని గ్రామస్తులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పత్తి రమణ,వార్డు మెంబర్లు,గ్రామ పెద్దలు మరియు ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## గిరిజనుల దశాబ్దాల సమస్యను తీర్చిన కూటమి ప్రభుత్వం



**గొలుగొండ, పతాకం న్యూస్:** మండలంలోని కొత్త యల్లవరం గ్రామ పంచాయతీ పరిధిలో అభివృద్ధి పనులకు రాష్ట్ర శాసనస భాపతి చింతకాయల అయ్యన్న పాత్రుడు శ్రీకారం చుట్టారు. రాజుపేట గ్రామం నుండి డొంకడా గిరిజన గ్రామం వరకు సుమారు రూ. 1 కోటి 40 లక్షల నిధులతో చేపట్టనున్న ఆర్ అండ్ బీ రోడ్డు అభివృద్ధి పనులకు ఘనంగా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కౌన్సిలర్ చింతకాయల రాజేష్,జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు అగిగర్ల అప్పలనాయుడు,గొలుగొండ మండల పార్టీ అధ్యక్షులు చిటికెల వేణుగోపాల్ పాల్గొన్నారు. ఎన్నో ఏళ్లగా ఇక్కడ నివాసం ఉంటున్న గిరిజన ప్రజలు రోడ్డు మార్గం లేక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఎన్ని ప్రభుత్వాలు మారిన గిరిజన గ్రామానికి రోడ్డు మార్గం ఏర్పాటు చెయ్యలేక పోయారు. కానీ కూటమి ప్రభుత్వం గిరిజన ప్రజల సమస్యను గుర్తించి గ్రామాల మధ్య రవాణా సౌకర్యాలను మెరుగుపరచడమే లక్ష్యంగా ఈ నిధులను కేటాయించినట్లు చింతకాయల రాజేష్ తెలిపారు.

## ఫిబ్రవరి 12న సమ్మెకు పారిశుద్ధ్య కార్మికులు సిద్ధం



**గాజువాక, పతాకం న్యూస్:** ఫిబ్రవరి 12వ తేదీ అఖిల భారత సమ్మె జయప్రదం చేయాలని జివి ఎంసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ పిలుపునిచ్చింది. నాలుగు లేబర్ కోడ్లు రద్దు, హైర్ & ఫైర్ విధానం రద్దు, ఉద్యోగ, ఉపాధి భద్రత, 8 గంటల పని దినం అమలు, కనీస వేతనాల పెంపు సాధన కోసం ఐక్యంగా సమ్మె చేద్దామని సిఐటియు నాయకుడు గొలగాని అప్పారావు విజ్ఞప్తి చేశారు. గాజువాక జోన్ నైట్ ప్యాకేజీ పారిశుద్ధ్య కార్మికుల విస్తృత సమావేశం ఉదయం 5 గంటలకు నాయుడు కాంప్లెక్స్ లో పాత గాజువాక జంక్షన్ వద్ద జరిగింది. జివిఎంసి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో గొలగాని అప్పారావు జోన్ బాధ్యులు కార్యదర్శి మాట్లాడారు. నిర్వహించారు. మంగవేణి పద్మ, లక్ష్మి, జయ, నాయుడు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ చట్టాన్ని కాపాడాలంటు ఉపాధి హామీ పనిముట్లతో నిరసన తెలిపిన సిపిఎం, గిరిజన రైతులు



**అరకులోయ, పతాకం న్యూస్:** సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మండల కేంద్రంలోని శిరగం పంచాయతీ పరిధిలోని సందివలస-నడీమివలస గ్రామాల్లో ఉపాధి హామీ చట్టంను కాపాడాలని, కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను ఖండిస్తూ సిపిఎం నాయకత్వంలో ఉపాధి కూలీలు నిరసన తెలిపారు. పాంగి నాగేష్, కూర్మన్న ఆధ్వర్యంలో జరిగిన ఈ నిరసనలో ఉపాధి కూలీలు పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ, నిధుల విడుదలలో కేంద్ర భాగస్వామ్యాన్ని 90% నుంచి 60%కి తగ్గించి, రాష్ట్ర ప్రభుత్వాలపై 40% భారాన్ని మోపుతోందని విమర్శించారు. ఇది భవిష్యత్తులో చట్టాన్ని పూర్తిగా నాశనం చేసే కుట్రలో భాగమని ఆరోపించారు. రోజుకు 600 రూపాయల కూలీ చెల్లించాలని, ప్రతి ఇంటికి 200 రోజుల పని కల్పించాలని డిమాండ్ చేశారు. విబిజిరాంజీ (VB-G RAM G) పేరుతో రాజకీయ రంగులు పులుముతూ, బీజేపీ-ఆర్ఎస్ఎస్ కుట్ర చేస్తున్నారని, ఇంటింటా ఉపాధి అవకాశాలు లేకుండా స్కీమ్ పేరుతో ప్రవేశపెట్టడంపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉపాధి కూలీలు మురళి, సురేష్, అప్పన్న, వంతల జయంతి, ఈశ్వరి తదితరులు పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ నిర్ణయాన్ని వ్యతిరేకించి, ఉపాధి హామీ చట్టాన్ని పూర్తిగా కాపాడాలని కేంద్రాన్ని డిమాండ్ చేయాలని సిపిఎం నాయకులు పిలుపునిచ్చారు.

## మన్యంలో ఆశాజనకంగా మిరియాల పంట



**పాడేరు, పతాకం న్యూస్:** ఏజెన్సీలోని కాఫీ తోటల్లో నీడ కోసం పెంచుతున్న సిల్వర్ ఓక్ చెట్లకు అల్లుకుని మిరియాల పాదులున్నాయి. మన్యంలో 2.72 లక్షల ఎకరాల్లో కాఫీ తోటలుంటే.. వాటిలో 70 వేల ఎకరాల్లో మాత్రమే మిరియాలు సాగు చేస్తున్నారు. కాఫీ రైతుల ఆసక్తి మేరకు తమ తోటల్లో మిరియాల పాదులు పెడతారు. ఒక్కో చెట్టుకు అల్లుకున్న పాదు ద్వారా ఏడాదికి 25 నుంచి 30 కిలోల పచ్చి మిరియాలు దిగుబడి వస్తుంది. దీంతో కాఫీ రైతులకు అదనపు ఆదాయం లభిస్తుంది. కేంద్ర సుగంధ ద్రవ్యాల బోర్డు సైతం మిరియాల రైతులకు అవసరమైన సలహాలు, సూచనలతో పాటు రాయితీపై వలిచే యంత్రాలు, ప్లాస్టిక్ టార్పలిన్లు అందిస్తున్నది. దీంతో మిరియాల పంటపై గిరిజన రైతులు ఆసక్తి చూపుతున్నారు. మిరియాల పంటను రైతులు ఫిబ్రవరి నెలాఖరు నుంచి కోస్తారు. కోసిన వాటిని ఎండబెట్టి, శుద్ధి చేసి మార్చి నెల నుంచి వారపు సంతల్లో విక్రయిస్తారు. నెలన్నర పైబడి ఏజెన్సీ వారపు సంతల్లో, గ్రామాల్లో మిరియాలు క్రయవిక్రయాలు జరుగుతుంటాయి. అలాగే మిరియాలకు సైతం నిత్యం డిమాండ్ ఉండడంతో ధర దిగజారే పరిస్థితి లేదనే ధీమా వర్తకులు, రైతులు వ్యక్తంచేస్తున్నారు. గతేడాది మార్కెట్ సీజన్ ప్రారంభంలో కిలో ధర రూ.450 కాగా.. సీజన్ ముగిసే నాటికి రూ.590 వరకు పెరిగింది. దీంతో కాఫీ తోటల్లో అంతర పంటగా మిరియాలు పండించే గిరిజన రైతులకు అదనపు ఆదాయాన్ని మిరియాలు సమకూరుస్తున్నాయి.

## సమాచార చట్టం, సామాజిక బాధ్యతపై సదస్సు

**గాజువాక, పతాకం న్యూస్:** అగనంపూడి కాలనీ పినమడక బోయాలమ్మ ఆలయ ప్రాంగణంలో సమాచార చట్టం సామాజిక బాధ్యతపై సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పట్టా రామ అప్పారావు పాల్గొని సమాచార హక్కు లోని వివిధ సెక్షన్లు కోసం వివరించారు. సమాచారం తెచ్చుకుని సమాజం లో ప్రజలకు అందే సేవలు, ప్రజా ధన అక్రమ దారులు పట్టిందేమో చూసి ప్రజలకు తెలిపి జాగృతము చెయ్యాలని తెలిపారు. పాల్గొన్న వారికి దరఖాస్తులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా పట్టా సమాచార హక్కుతో అనేక మందికి అర్థిక భరోసా కల్పించారని ,ఉక్కు ఉద్యోగులు ప్రమాదాల్లో చనిపోయిన నాలుగు కుటుంబాలకు కన్స్యూమర్ కోర్టులో కేసులు వేయించి లక్షల్లో బాధితులకు ఇప్పించారు. పేదలకు,పేద విద్యార్థులకు,ఆలయాలకు అర్థిక సాయం చేసి నలుగురికి ఆదర్శంగా నిల్చిన పట్టా రామ అప్పారావు సేవలు కొనియాడి బోయలమ్మ ఆలయ కమిటీ ఘన సన్మానం చేసి జ్ఞాపికను అందించారు. ఈ కార్యక్రమం లో బంధం అప్పలరాజు, పొడుగు వరహాలు,ఉమా మహేశ్వర రావు,వానపల్లి వెంకట రమణ ,అట్టా అప్పారావు,మడుగుల నర్సింగ రావు,వంకర రాము,బొండా ఈశ్వర రావు,ఉక్కు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# మధ్యలో నిలిచిన పంచాయతీ భవనం




**రోలుగుంట, పతాకం న్యూస్:** అనకాపల్లి జిల్లా రోలుగుంట మండలం గుండుబాడు పంచాయతీలో ప్రభుత్వ పథకాలు అమలు జరగడం లేదు . సుమారు పది సంవత్సరాల క్రితం ప్రారంభమైన పంచాయతీ భవనం నిర్మాణం మధ్యలో నిలిచిపోయింది. ఎన్టీఆర్ సుజల స్రవంతి పథకం ద్వారా గ్రామాలకు మంచినీటి సదుపాయం అందాల్సి ఉన్నా, ఇప్పుడు ఏ నీళ్లు రావడం లేదు. గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గుండుబాడు పంచాయతీలో పంచాయతీ భవనం నిర్మాణం మధ్యలో ఆగిపోయింది. గుండుబాడు పంచాయతీలో పది సంవత్సరాల క్రితం పంచాయతీ భవనం నిర్మాణానికి ప్రారంభోత్సవం జరిగింది. గ్రామ ప్రజల సమక్షంలో పనులు మొదలయ్యాయి. కొంతమేర పనులు పూర్తయ్యాయి. ఆ తర్వాత నిధులు సరిగా అందకపోవడం, నిర్మాణ సంస్థల నిర్లక్ష్యంతో పనులు పూర్తిగా ఆగిపోయాయి. ఇప్పుడు ఆ భవనం ఖాళీగా ఉండి, చుట్టూ మురికి, పిచ్చి మొక్కలు వచ్చాయి. పంచాయతీ సమావేశాలు, ముఖ్యమైన కార్యక్రమాలు వేరే చోట చేసుకోవడం ఇబ్బందిగా ఉంటుంది. గ్రామస్తులు ఎన్నోసార్లు మండల అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన ఫలితం లేదు. ఎన్టీఆర్ సుజల స్రవంతి పథకం పూర్తిగా విఫలమైంది. పంచాయతీలోని బలిసిపాలెం, కసిరెడ్డిపాలెం, గుర్రాలపాలెం గ్రామాలకు ఎన్టీఆర్ సుజల స్రవంతి పథకం ద్వారా మంచినీటి సరఫరా జరగాలి. కానీ పథకం పని చేయడం లేదు. ఈ గ్రామాల ప్రజలు రోజూ కిలోమీటర్ల దూరం ప్రయాణించి నీళ్లు తీసుకువస్తున్నారు. మహిళలు, పిల్లలు ఎక్కువగా బాధపడుతున్నారు. “పథకం ప్రకటించారు కానీ మాకు నీళు రాలేదు. ఇలా ఎంతకాలం?” అంటూ గ్రామస్తులు తీవ్రంగా వాపోతున్నారు. రోలుగుంట మండల డెవలప్మెంట్ అధికారి కార్యాలయానికి ఫిర్యాదు చేశారు. కానీ స్పందన లేకపోవడంతో జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాలని నిర్ణయించారు. పంచాయతీ భవనం త్వరగా పూర్తి చేయాలి. సుజల స్రవంతి పథకం పూర్తిస్థితిలో పని చేయాలి. ఇతర గ్రామాల్లో కూడా ఇలాంటి సమస్యలు ఉన్నాయని చెబుతున్నారు. ఈ పరిస్థితి ప్రభుత్వ పథకాల అమలులో లోపాలను తెలియజేస్తోంది. అధికారులు త్వరగా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

## 26 నుంచి శంబర పోలమాంబ సంబరాలు



**మక్కువ, పతాకం న్యూస్:** ఉత్తరాంధ్రుల ఇలవేల్పు, కోర్కెల తీర్చే కల్పవల్లి శంబర పోలమాంబ సంబరాలకు వేళయ్యింది. ఈనెల 26, 27, 28న జాతర జరగనున్న నేపథ్యంలో అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. సోమవారం తొలేళ్లు, మంగళవారం సిరిమానోత్సవం, బుధవారం అంపకోత్సవం నిర్వహించనున్నారు. జాతర మహోత్సవాలకు ఉత్తరాంధ్ర జిల్లాలతో పాటు ఛత్తీస్‌గఢ్, తెలంగాణ, ఒడిశా ప్రాంతాల నుంచి లక్షలాదిగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఎవరికీ ఎటువంటి అసౌకర్యం కలగకుండా సర్వం సిద్ధం చేశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 800 మంది పోలీసులతో పాటు సీఆర్‌పీఎఫ్ సిబ్బంది కూడా బందోబస్తు నిర్వహించనున్నారు. మరోవైపు మూడు జిల్లాల్లో వివిధ శాఖలకు చెందిన 60మంది సిబ్బందిని ప్రత్యేకంగా నియమించారు. భక్తుల కోసం ఆర్టీసీ వివిధ ప్రాంతాల నుంచి 222 బస్సులను నడపనుంది. సాలూరు నుంచివచ్చే వాహనాలు, బస్సులకు వనంగుడి సమీపంలో , పార్వతీపురం, మక్కువ, బొబ్బిలి నుంచి వచ్చే వాహనాలకు శంబర జడ్పీ హైస్కూల్ వద్ద పార్కింగ్ స్థలాలు కేటాయించారు. భక్తుల కోసం 22వేల లడ్డూలు, పులిహోరను సిద్ధం చేస్తున్నారు. ఇందుకోసం నాలుగు కౌంటర్లను ఏర్పాటుచేశారు. ఉచిత దర్శనం కోసం ఏడు క్యూలైన్లు, రూ. 100 టికెట్? తీసుకున్న భక్తులకు నాలుగు క్యూలైన్లు, రూ.20 టికెట్? తీసుకున్న వారికి నాలుగు క్యూలైన్లు సిద్ధం చేశారు. ఆలయాల పరిసరాల్లో కేశఖండనశాల, తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేశారు. గ్రామంలో పారిశుధ్యం మెరుగుకు సుమారు 120మంది సిబ్బందిని నియమించారు. శంబర పీహెచ్‌సీ ఆధ్వర్యంలో నాలుగు చోట్ల వైద్యశిబి రాలను ఏర్పాటు చేయనున్నారు. మొబైల్ ట్యాంక్‌ల ద్వారా భక్తులకు తాగునీటి సౌకర్యం కల్పించనున్నారు. కాగా ఆదివారం శంబరలో ఏర్పాట్లను సబ్?కలెక్టర్లు వైశాలి, పవార్ స్వప్నిల్ జగన్నాథ్ పరిశీలించారు. జాతరలో తొలిఘట్టమైన తొలేళ్లు ఉత్సవాన్ని సోమవారం వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ ఉత్సవంలో పాల్గొనేవారంతా ఉపవాసం దీక్ష చేస్తారు. సాయంత్రం నాలుగు గంటల సమయంలో పోలమాంబ చదురుగుడి నుంచి ఘటాలతో బయలుదేరి తిరువీధి నిర్వహిస్తారు. రాత్రి 12గంటలకు గద్దె వద్దకు చేరుకుంటారు. ఉపవాసదీక్షలో ఉన్నవారు నాగలికి పూజ చేస్తారు. కాడెద్దుల్లా నిల్చొని వరి విత్తనాలను చేతబట్టి పోలమాంబను వేడుకుంటారు. ఆ తర్వాత వాటిని గ్రామస్థులకు అందజేస్తారు. వాటిని ధాన్యంలో కలుపుకుని పొలంలో జల్లితే పంటలు బాగాపండుతాయని గ్రామస్థుల నమ్మకం. కాగా శంబర జాతరలో భాగంగా ఆనవాయితీ ప్రకారం.. ఆదివారం గ్రామంలో కారుగేదె వాలకం నిర్వహించారు.

## ఉత్తమ గ్రంథాలయాధికారిణిగా నర్సీపట్నం గ్రంథాలయాధికారిని పి. దమయంతికి అవార్డు



**నర్సీపట్నం, పతాకం న్యూస్:** 77వ ఘనతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని నర్సీపట్నం శాఖా గ్రంథాలయాధికారిణి పి. దమయంతికి ఉత్తమ గ్రంథాలయాధికారిణి అవార్డు దక్కింది. విశాఖపట్నం పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో జరిగిన అధికారిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హరిధీంద్ర ప్రసాద్ ఆమెకు ప్రశంస పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వన్నెంరెడ్డి సతీష్ కుమార్, కార్యదర్శి బి. కుమార్ రాజుతో పాటు జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగులు దమయంతిని ఘనంగా అభినందించారు. గ్రంథాలయ అభివృద్ధికి నిరంతర సహకారం అందించిన రిటైర్డ్ పి.డి. ప్రభాకర రావు, అలాగే జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్ష, కార్యదర్శులకు దమయంతి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నర్సీపట్నంలో పలువురు ప్రముఖులు, పాఠకులు ఆమెను అభినందించారు.

## అరకులో పర్యాటకుల సందడి



**అరకు, పతాకం న్యూస్:** అరకులోయలో పర్యాటకులు సందడి చేశారు. సందర్శకులు ట్రైబల్ మ్యూజియం, పద్మాపురం గార్డెన్, సుంకరమెట్ట కాఫీతోటల మధ్య ఉడెన్‌బ్రిడ్జి, గాలికొండ వ్యూపాయింట్, మాడగడ సన్‌రైజ్ వ్యూపాయింట్‌లను పర్యాటకులు సందర్శించారు. రిసార్టులు, లాడ్జీలు, టెంట్‌లు, ట్యాక్సీ, ఆటోవాలాలకు వ్యాపారం సాగింది. మన్యంలోని పర్యాటక ప్రదేశాల్లో సందర్శకుల సందడి నెలకొంది. శీతాకాలం ముగింపు నేపథ్యంలో ప్రకృతి, మంచు అందాలు ఆకర్షిస్తుండడంతో స్నేహితులు, కుటుంబాలతో కలిసి ఏజెన్సీలోని పర్యాటక ప్రాంతాల సందర్శనలకు తరలి వస్తున్నారు. దీంతో అనంతగిరి మండలంలో బొర్రా గుహలు మొదలుకుని చింతపల్లి మండలం లంబసింగి వరకు సందడి నెలకొంది. బొర్రా గుహలు, కటికి, తాడిగుడ జలపాతాలు, అరకులోయ మండలంలో మాడగడ సన్‌రైజ్ పాయింట్?, గిరిజన మ్యూజియం, పద్మాపురం ఉద్యానవనం, డుంబ్రిగుడ మండలంలోని చాపరాయి గెడ్డ, పాడేరు మండలంలో కాఫీ తోటలు, వంజంగి హిల్స్, జి.మాడుగుల మండలంలోని కొత్తపల్లి జలపాతం, చింతపల్లి మండలంలో తాజంగి రిజర్వాయర్, చెరువువేనం మేఘాల కొండ, లంబసింగి ప్రాంతాల్లో పర్యాటకుల రద్దీ నెలకొంది. ఆంధ్ర కశ్మీర్ లంబసింగిలో పర్యాటకులు సందడి చేశారు. లంబసింగి ప్రకృతి అందాలను వీక్షించేందుకు భారీ సంఖ్యలో తరలి వచ్చారు. లంబసింగి జంక్షన్, చెరువులవేనం, భీమనాపల్లి, తాజంగి జలాశయం వద్దకు ఉదయం ఆరు గంటలకే పర్యాటకులు చేరుకున్నారు. పదకొండు గంటల వరకు చెరువులవేనం వ్యూపాయింట్ వద్ద పర్యాటకులు మంచు అందాలను తిలకిస్తూ ఎంజాయ్ చేశారు. ప్రకృతి అందాలను కెమెరాలో బంధించేందుకు పోటీ పడ్డారు. తాజంగి జలాశయం వద్ద సాహసక్రీడలు జిప్‌లైన్, బోటింగ్ చేసేందుకు సందర్శకులు ఆసక్తి చూపారు.

## 28 నుంచి ట్రైబల్ మ్యూజియం, పద్మాపురం గార్డెన్ కార్మికులు సమ్మె




**అరకులోయ, పతాకం న్యూస్:** ఐటీడీఏ నిర్వహణలో ఉన్న అరకులోయ ట్రైబల్ మ్యూజియం, పద్మాపురం గార్డెన్ కార్మికులు సమ్మె నోటీసులను సంబంధిత మేనేజర్లకు అందజేశారు. తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 28వ తేదీ నుంచి సమ్మె చేయనున్నట్టు ప్రకటించారు. సీనియారిటీని అనుసరించి కార్మికులను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం రూ.26 వేలకు పెంచాలని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, తదితర డిమాండ్‌లు పరిష్కరించాలని ఐటీడీఏ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ జిల్లా కార్యదర్శి దాడి రాజు, గౌరవాధ్యక్షుడు ఉమామహేశ్వరరావు తెలిపారు. ఐటీడీఏ అధికారులు స్పందించి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు.

## మన్యాన్ని వణికిస్తున్న చలి



**పాడేరు, పతాకం న్యూస్:** మన్యంలో చలి గజగజలాడిస్తోంది. వాతావరణంలోని మార్పులతోపాటు ఉత్తరాది నుంచి వీస్తున్న శీతల గాలుల ప్రభావంతో చలి వణికిస్తోంది. ఉదయం వేళల్లో పొగమంచు సైతం దట్టంగానే కురుస్తోంది. దీంతో ఎదురుగా ఉన్న వ్యక్తులు సైతం కన్పించని పరిస్థితి నెలకొంది. దీంతో వాహనదారులు లైట్లు వేసుకుని రాకపోకలు సాగిస్తున్నారు. అయితే తాజా వాతావరణం మన్యం సందర్శనకు విచ్చేసే పర్యాటకులకు ఎంతగానో ఆకర్షిస్తున్నది. మన్యంలో కనిష్ఠ ఉష్ణోగ్రతలు సింగిల్ డిజిట్‌లోనే కొనసాగుతున్నాయి. అరకులోయలో 7.4 డిగ్రీల సెల్సియస్‌గా కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదుకాగా జి.మాడుగుల, హుకుంపేటల్లో 8.3, ముంచంగిపుట్టులో 9.6, పెదబయలులో 10.1, చింతపల్లిలో 9.8, కొయ్యూరులో 14.6 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

## ‘సింగిల్ నోడల్’ ద్వారా రూ.5,929 కోట్ల నిధులివ్వండి.. పోలవరం మూడో విడత అడ్వాన్సుపై కేంద్రానికి లేఖ



**అమరావతి, పతాకం న్యూస్:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో పోలవరం ప్రాజెక్టుకు కేంద్రం కేటాయించిన నిధుల్లో మూడో విడత అడ్వాన్సుగా సుమారు రూ.5,929 కోట్లు విడుదల చేయాలని ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ అధికారులు కేంద్రాన్ని కోరారు. ఈ అంశం ఆర్థిక శాఖ, కేంద్ర జలశక్తిల పరిశీలనలో ఉంది. ప్రస్తుత బడ్జెట్‌లో ఈ ప్రాజెక్టుకు కేటాయించిన నిధుల్లో కేంద్రం ఇప్పటికే రెండు విడతలుగా దీనికి అడ్వాన్సు నిధులిచ్చింది. వీటిలో రాష్ట్రం 80 శాతానికి పైగా ఖర్చు చేసింది. బడ్జెట్‌లో కేటాయించిన నిధులు మూడో విడత ఇవ్వాలంటు కూడా లేఖ రాసింది. ఈ నిధులిచ్చే విధానాన్ని మార్చాలని కేంద్ర అధికారులు మొదట భావించారు. ప్రస్తుతం ఆ విధానం మారిస్తే ఇబ్బందులు ఎదురవుతాయని, ఇప్పటి వరకు ఇస్తున్న సింగిల్ నోడల్ ఖాతా విధానాన్నే కొనసాగించాలని ఆంధ్రప్రదేశ్ అధికారులు దీనిపై తాజాగా లేఖ రాశారు. దీంతో మూడో విడత అడ్వాన్సు నిధులు కూడా కేంద్రం నుంచి రానున్నాయి. ‘సింగిల్ నోడల్’ కాకుంటే ఇబ్బంది : రెండు విధానాల్లో (స్పర్శ్ విధానం, సింగిల్ నోడల్? ఏజెన్సీ) కేంద్ర ప్రాయోజిత పథకాలకు ఆర్థికశాఖ, నిధులు విడుదల చేస్తోంది. ఇప్పటివరకు పోలవరం ప్రాజెక్టుకు సింగిల్ నోడల్ ఖాతా విధానంలోనే నిధులిచ్చింది. ఇప్పుడు మాత్రం దీన్ని మార్చి స్పర్శ్ నమూనాలో విడుదల చేస్తామని పేర్కొంది. ఇందుకు పోలవరం, రాష్ట్ర ఆర్థిక శాఖకు సంబంధించిన అధికారులు సమ్మతించలేదు. ఈ సంవత్సరం జూన్ వరకు పోలవరంలో పనులు ముమ్మరంగా సాగనున్నాయని, నిధులు అత్యవసరమని కేంద్రానికి జలవనరుల శాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్ తేదీన లేఖ రాశారు. ఇప్పుడు స్పర్శ్ విధానానికి మారిస్తే ఆ విధివిధానాలన్నీ పూర్తి చేసేందుకు మరింత సమయం పడుతుందని, అవసరమైనప్పుడు నిధుల లభ్యత లేకుండా పోతుందని ఆ లేఖలో పేర్కొన్నారు. ఈ విధానంలో కేంద్రం మొదట అవసరమైన నిధులు కేటాయించి, ఆ తర్వాత వాటిని రాష్ట్రానికి విడుదల చేస్తుంది. ఈ పథకం అమలు చేసే ఏజెన్సీ సింగిల్ నోడల్ ఖాతాను, జీరో బ్యాలెన్సు నిధులతో నిర్వహిస్తుంది. ఎప్పుడు బిల్లు చెల్లించాల్సి వస్తే అప్పుడు ఆ ఖాతాకు రాష్ట్ర ప్రభుత్వమే నిధులను విడుదల చేస్తుంది. బడ్జెట్ విడుదల ఉత్తర్వులు ఇచ్చిన తర్వాత చేసిన పనికి బిల్లులను సమర్పిస్తారు. ఆ ప్రక్రియ అనంతరం అప్పుడు ఆ పథకం నిర్వహించే మేనేజర్ సంబంధిత డ్రాయింగ్ డిస్‌బర్స్‌మెంట్ అధికారులకు నిధులు విడుదల చేస్తారు.

## అంగరంగ వైభవంగా సాగుతున్న విశాఖ ఉత్సవ్



**విశాఖపట్నం, పతాకం న్యూస్:** విశాఖ ఉత్సవ్ అంగరంగ వైభవంగా సాగుతోంది. వేడుకలకు సందర్శకులు భారీగా తరలివచ్చారు. ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన ఆకృతులు, పుష్పాలంకరణల వద్ద సెల్ఫీలతో సందడి చేశారు. మధ్యాహ్నం మూడు గంటల తరువాత ప్రధాన వేదిక, గోకుల్‌పార్కు వేదిక వద్ద సందడి నెలకొంది. ఆయా ప్రాంతాల్లో ఏర్పాటుచేసిన ఫుడ్ కోర్టుల వద్ద ఇష్టమైన ఆహారాన్ని ఆస్వాదిస్తూ ఎంజాయ్ చేశారు. గేమింగ్ జోన్ల వద్ద చిన్నారులు కేరింతలు కొట్టారు. సాయంత్రం 5.30 గంటల తరువాత గోకుల్‌పార్కులో సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. సూపర్‌సింగర్ ఫేమ్ నాయుడు, సెలబ్రిటీ సింగర్ సబీహా తమ పాటలతో అలరించారు. కుసుమ హరనాథ్ డ్యాన్స్ అకాడమీ కళాకారుల నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. విజ్జు నేతృత్వంలో స్పెషల్ యాక్ట్, రామ్ మ్యాజిక్ షో అలరించాయి. ఆర్కే బీచ్‌లో ప్రధానవేదికపై నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అబ్బురపరిచాయి. యుఫో రియా చిత్రంలో రామ రామ పాటకు చిన్నారులతో కలిసి చిత్రంలోని నటీనటులు భూమిక, రోహిత్, పృధ్వీ, లిఖిత, విఘ్నేష్ డ్యాన్స్ చేశారు. అనంతరం కామాక్షి లైవ్ ఇన్‌కన్సెర్ట్ సంగీత సాగరంలో ఓలలాడించింది. యుఫోరియా చిత్రబృందం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గుణశేఖర్ దర్శకత్వంలో భూమిక కీలకపాత్రలో నటించిన ఈ చిత్రంలోని ఎన్నో వసంతాల పాటను భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీని వాసరావు, సీపీ శంఖబ్రతబాగ్చి విడుదల చేశారు. ఉత్సవ్ నిర్వహణ పట్ల సందర్శకుల్లో అసంతృప్తి పెల్లుబికింది. ఆశించినస్థాయిలో సాంస్కృతిక కార్యక్రమాలు లేకపోవడతో బహిరంగంగానే అసహనం వ్యక్తం చేశారు. సాయంత్రం ఆరు గంటల నుంచి కార్యక్రమాలు ప్రారంభమవుతాయని ప్రకటించి, 8 గంటల వరకు ప్రారంభించపోవడంతో చాలా మంది వెనుదిరిగారు. రెండోరోజు సినిమా యూనిట్ సందడితో సరిపెట్టేశారని వ్యాఖ్యానించారు. కామాక్షి మరుసటి రోజు కార్యక్రమాలపైనా ప్రచారం చేయకపోవడంపై విమర్శలు వెల్లువెత్తాయి.

## మహాశివరాత్రి జాతరకు పక్కా ఏర్పాట్లు చేయాలి

**నెల్లిమర్ల, పతాకం న్యూస్:** ప్రసిద్ధ పుణ్యక్షే త్రం రామతీర్థం రామస్వామి దేవస్థానం వద్ద ఫిబ్రవరి 15న జరుగనున్న మహాశివరాత్రి జాతరను విజయవం తం చేసేందుకు అన్ని శాఖల అధికారులు కలిసికట్టుగా కృషి చేయాలని ఎమ్మెల్యే లోకం నాగమాధవి అన్నారు. ఈ మేరకు మహాశివరాత్రి జాతర ఏర్పాట్లపై రామతీ ర్థం దేవస్థానం వద్ద సమీక్షా సమావేశం నిర్వహించారు. దేవస్థానం ఈవో వై.శ్రీనివాసరావు అధ్య క్షతన జరిగిన ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడు తూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్య లు చేపట్టాలన్నారు. జాతరలో మద్యం అమ్మకాలు జరగకుండా ఎక్సైజ్? అధికారులు నిఘా ఉంచాలని ఆమె ఆదేశించారు. పారిశుధ్య పరిస్థితులు మెరుగుపరిచేందు కు పంచాయతీరాజ్ అధికారులు అప్రమత్తంగా వ్యవ హరించాలని సూచించారు. విద్యుత్ సరఫరా సమస్య లు తలెత్తకుండా ఆ శాఖాధికారులు పటిష్టమైన చర్య లు తీసుకోవాలన్నారు. ఆర్టీసీ అధికారులు బస్సుల సంఖ్యను పెంపుదల చేయాల న్నారు. తాత్కాలిక మరు గుదొడ్లు, స్నానపు గదులు ఎక్క డికక్కడ ఏర్పాటు చే యాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈవో శ్రీనివాసరావు, తహసీల్దార్ కె.శ్రీకాంత్, డిప్యూటీ ఎంపీడీవో శంకర జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

# తూర్పుగోదావరి జిల్లాలో పట్టాలెక్కుతున్న పర్యాటక ప్రాజెక్టులు



**రాజమహేంద్రవరం, పతాకం న్యూస్:** పర్యాటకాన్ని కూటమి ప్రభుత్వం తిరిగి పట్టాలెక్కించడానికి కృషి చేస్తోంది. పర్యాటకానికి పారిశ్రామిక హోదానిస్తూ తీసుకొచ్చిన పాలసీలు ఈ రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు ఊతమిస్తున్నాయి.తూర్పుగోదావరి జిల్లాను పర్యాటకంగా పరుగులు పెట్టించడానికి అందుబాటులో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకునేందుకు కూటమి ప్రభుత్వ అధికార యంత్రాంగం ఆ దిశగా కృషి చేస్తోంది. నేడు జాతీయ పర్యాటక దినోత్సవం సందర్భంగా జిల్లాలో ఉన్న వనరులు, కొత్త ప్రాజెక్టుల వివరాలను సమగ్రంగా పరిశీలిద్దాం. ధవళేశ్వరం నుంచి కడియపులంక వరకు గోదావరిలో బోటు విహారానికి జిల్లా అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. అందుకుగాను గోదారి గట్టు పొడవునా పలుస్టాళ్లను ఏర్పాటు చేయనున్నారు. ప్రస్తుతం ఈ పనులకు టెండర్లను పిలిచారు. రాజ మహేంద్రవరంలోని పుష్కరాల రేవు, సరస్వతి ఘాట్, కోనసీమలో మూడు హౌస్ బోట్లు తద్వారా అందుబాటులోకి రానున్నాయి. రాజమహేంద్రవరం నుంచి ప్రారంభమయ్యే పాపికొండల పర్యాటకానికి ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల ఆధ్వర్యంలో దాదాపు 40 బోట్లుండగా ప్రతి శని, ఆదివారాల్లో దాదాపు 1200 మంది పర్యాటకులు విహారానికి వెళ్తున్నారు. కేవలం సాధారణ రోజుల్లోనైతే 500 వరకు ఉంటోంది. బ్రిడ్జిలంక ఐల్యాండ్‌లో క్యాంప్ ఫైర్, వినోదానికి సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేస్తే మరింత గిరాకీ పెరుగుతుందని పర్యాటక రంగ నిపుణులు సూచిస్తున్నారు. పర్యాటకులు కనీసం మూడు రోజులపాటు ఉండేలా చేయడం ద్వారా వసతులు, పర్యాటక కేంద్రాలు ఏర్పాటు చేస్తే అనేక మందికి ఉపాధి అవకాశాలు ఎక్కువగా లభిస్తాయి. ఇందుకు కొందరు ఇళు ఏర్పాటు చేస్తున్నా, భోజనం విషయంలో మాత్రం వెనకడుగు వేస్తున్నారు. తూర్పుగోదావరిలో 9 మంది ఆసక్తి చూపినప్పటికీ పర్యాటకుల స్పందన పెద్దగా లేదు. పాపికొండలు వెళ్లేందుకు బోటు ఎక్కే ప్రాంతంలో పోశమ్మ గండి, సీతానగరం పరిసరాల్లో ఈ తరహా ఏర్పాట్లను చేస్తే పర్యాటకులు ఆసక్తి చూపే అవకాశాలు ఉన్నాయి.

ముందు రోజు రాత్రి అక్కడ బస చేసి మరుసటి రోజు ఉదయం పాపికొండల యాత్రకు హాయిగా వెళ్లవచ్చు. ఇందుకుగాను రూ.94 కోట్ల వ్యయంతో చేపడుతున్న అఖండ గోదావరి పర్యాటక ప్రాజెక్టు పూర్తయితే ఊతమిచ్చినట్టు అవుతుంది. కేరళ తరహాలో బోటు విహారంతో పాటు, రాత్రి నదిలోనే ఉంటూ ప్రకృతిని ఆస్వాదించే అవకాశం ఉంటుంది. జిల్లాలోని మూడు ప్రాంతాల్లో హౌస్ బోట్లు, జల క్రీడలకు సంబంధించిన వివిధ పడవలు అందుబాటులోకి రానున్నాయి. రాజమహేంద్రవరం పుష్కరాల రేవు, సరస్వతీ ఘాట్, కొవ్వూరులోని గోష్పాద క్షేత్రంలో మూడు హౌస్, నాలుగు జలక్రీడల బోట్లు అందుబాటులోకి తీసుకొచ్చేందుకు సైతం అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఇటీవల విజయవాడలో ఏర్పాటు చేసిన హౌస్‌బోట్ నమూనాలోనే వీటిని ఏర్పాటు చేయనున్నారు. మరో నెల రోజుల్లో ఇవి పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చే అవకాశాలు ఉన్నాయి.

ఏపీలో పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి కేంద్ర పథకాలు ఉపయోగపడుతున్నాయి. ఈ విషయంలో వైఎస్సార్సీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసినా కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపడంతో వివిధ పథకాల కింద పెద్దఎత్తున నిధులు కేటాయించారు. ప్రసాద్ పథకం కింద రూ. 25 కోట్ల 32 లక్షలతో అన్నవరం దేవస్థానంలో భక్తులకు మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నారు.

సాస్కీ పథకం కింద రూ. 172.35 కోట్లతో గండికోట, అఖండ గోదావరి అభివృద్ధి పనులు చేపడుతున్నారు. స్వదేశ్ దర్శన్ 2.0 పథకం కింద అరకు-లంబసింగి, సూర్యలంక బీచ్ అభివృద్ధికి రూ.127.39 కోట్లు వెచ్చిస్తున్నారు. ఛాలెంజ్ బేస్డ్ డెస్టినేషన్ డెవలప్‌మెంట్ కింద రూ. 49.49 కోట్లతో అహోబిలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టు అభివృద్ధి చేస్తున్నారు. ప్రస్తుతం చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులు పర్యాటక రంగ అభివృద్ధిలో కీలకం కానున్నాయి.

# కృష్ణంపాలెం గ్రామంలో ఇళ్ల తొలగింపులో ఉద్రిక్తత

**రాంబిల్లి, పతాకం న్యూస్:** మండలంలో ప్రత్యేక ఆర్థిక మండలి కోసం సేకరించిన కృష్ణంపాలెం గ్రామంలో ఇళ్ల తొలగింపును స్థానికులు అడ్డుకున్నారు. తమకు పునరావాసం కల్పించి, సమస్యలను పరిష్కరించే వరకు గ్రామాన్ని ఖాళీ చేసేది లేదని స్పష్టం చేశారు. ఇళ్లు కూల్చివేతకు అధికారులు తీసుకువచ్చిన ఎక్స్‌కవేటర్ల ముందు బైఠాయించారు. దీంతో కొంతసేపు ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. దీంతో చేసేదేమీ లేక అధికారులు వెనుదిరిగారు. అంతకుముందు పలువురు నిర్వాసితులు మాట్లాడుతూ, ఎస్ఈజడ్ కోసం 18 సంవత్సరాల క్రితం పంట భూములు, ఉన్న ఊరును త్యాగం చేశామని, కానీ ఇంతవరకు తమ సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించలేదని, ఇప్పుడు బలవంతంగా గ్రామాన్ని ఖాళీ చేయించడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. నిర్వాసితులకు ఇంతవరకు పునరావాసం కల్పించలేదని, పూర్తిస్థాయిలో ఆర్అండ్ఆర్ ప్యాకేజీ ఇవ్వలేదని చెప్పారు. ఇవేమీ అమలు చేయకుండా రెవెన్యూ అధికారులు ఏడాది నుంచి తమను బలవంతంగా ఖాళీ చేయడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. పునరావాసం కల్పించకుండా ఇళ్లను ఖాళీ చేయిస్తే.. తాము ఎక్కడ తలదాచుకోవాలో అధికారులే చెప్పాలని అన్నారు. ఇటు వ్యవసాయం లేక, అటు తాము ఇచ్చిన భూముల్లో ఏర్పాటు చేసిన పరిశ్రమల్లో ఉపాధి లభించక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. సమస్యలన్నీ పరిష్కరించిన తరువాత గ్రామాన్ని ఖాళీ చేయిస్తామని గతంలో చెప్పిన అధికారులు.. ఇప్పుడు అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఎమ్మెల్యే



సుందరపు విజయ్‌కుమార్, ఎంపీ సీఎం రమేశ్ స్పందించి తమ సమస్యలను పరిష్కరించి న్యాయం చేయాలని, అంతవరకు గ్రామాన్ని ఖాళీ చేసేది లేదని స్పష్టం చేశారు.

## విజయవాడ లోక్ భవన్ లో ‘ఎట్ హోం’... హాజరైన చంద్రబాబు, పవన్, లోకేశ్



**అమరావతి, పతాకం న్యూస్:** 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ జస్టిస్ ఎస్. అబ్దుల్ నజీర్ విజయవాడలోని లోక్ భవన్‌లో ‘ఎట్ హోమ్’ కార్యక్రమాన్ని సోమవారం సాయంత్రం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సాంప్రదాయ తేనీటి విందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ తదితరులు హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. రాజ్యాంగ అధిపతులు, పరిపాలన, న్యాయవ్యవస్థకు చెందిన ప్రముఖులు ఒకేచోట చేరడంతో ఈ కార్యక్రమం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన అతిథులను గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, ఆయన అర్ధాంగి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమం ప్రారంభంలో పోలీస్ బ్యాండ్ బృందం జాతీయ గీతాన్ని ఆలపించగా, ఆహూతులందరూ గౌరవ వందనం సమర్పించారు. ఈ వేడుకలో శాసనసభ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, పలువురు రాష్ట్ర మంత్రులు, శాసనసభ్యులు, ఎమ్మెల్సీలు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీ సహా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

అనంతరం గవర్నర్, ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి వేదికపై నుంచి కిందకు వచ్చి ఇతర అతిథులతో కలిసిపోయారు. స్వాతంత్ర్య సమరయోధులతో ప్రత్యేకంగా ముచ్చటిస్తూ వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, పద్మ పురస్కార గ్రహీతలు, కళాకారులు, క్రీడాకారులతో ఆత్మీయంగా పలకరించారు. నేతల మధ్య సరదా సంభాషణలతో లోక్ భవన్ ప్రాంగణమంతా ఆహ్లాదకర వాతావరణం నెలకొంది.

ఈ సందర్భంగా లోక్ భవన్?ను విద్యుత్ దీపాల అలంకరణలతో సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. రాజ్యాంగబద్ధమైన పదవుల్లో ఉన్న అధిపతులంతా ఒకేచోట చేరిన ఈ కార్యక్రమం, రాష్ట్రంలో పరిపాలన సామరస్యాన్ని ప్రతిబింబించింది. గత ఏడాది కాలంలో రాష్ట్రం సాధించిన ప్రగతి, గణతంత్ర స్ఫూర్తి గురించి పలువురు ప్రముఖులు ఈ సందర్భంగా స్మరించుకున్నారు. కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య దాదాపు గంటన్నర పాటు సాగిన ఈ ‘ఎట్ హోమ్’ కార్యక్రమం ప్రశాంతంగా ముగిసింది.

# ఈ లక్షణాలు కనిపిస్తే డయబెటీస్ ఉన్నట్లే!

మధుమేహం.. చాపకింద నీరులా సోకే వ్యాధి. మరి, దీన్ని గుర్తించడం ఎలా? లక్షణాలు ఏమిటీ? మధుమేహం రాకుండా ఉండాలంటే ఏం చేయాలి? తదితర వివరాలు తెలుసుకొని అప్రమత్తంగా ఉండండి. మధుమేహం.. దీన్నే డయబెటీస్, చక్కెర వ్యాధి అని అంటారు. ఈ రోజుల్లో తక్కువ వయస్సు ఉన్నవారిని సైతం ఈ వ్యాధి వేదిస్తోంది. శరీరంలో ఉండే చక్కెర (గ్లూకోజ్) హెచ్చు తగ్గుల వల్ల ఈ పరిస్థితి ఏర్పడుతుంది. అయితే, మధుమేహాన్ని వ్యాధిగా భావించవద్దు. ఇది కేవలం ఆరోగ్య సమస్య మాత్రమే. సరైన డైట్ పాటిస్తే.. మధుమేహం పూర్తిగా మాయమవుతుంది. మధుమేహం ఉన్నా సరే ఎక్కువ కాలం జీవించేవాళ్లు ప్రపంచంలో చాలామంది ఉన్నారు. వీరంతా సరైన ఆహార నియమాలు, జీవనశైలితో మధుమేహాన్ని జయిస్తున్నారు. అయితే, మధుమేహం మీపై దాడి చేసే అవకాశాన్ని అస్సలు ఇవ్వొద్దు. ఒకసారి వచ్చిందంటే.. దాన్ని అదుపు చేయడం చాలా కష్టం. కాబట్టి.. ప్రతి ఒక్కరూ మధుమేహం గురించి.. ముందస్తు లక్షణాలు.. జాగ్రత్తలు గురించి తప్పకుండా తెలుసుకోవలసిందే.



మనం తినే ఆహారంలో కూడా చక్కెర ఉంటుంది. మోతాదుకు మించిన ఆహారం తిన్నట్లయితే శరీరంలో చక్కెర స్థాయిలు కూడా పెరిగిపోతాయి. దాన్ని కంట్రోల్ చేసే సామర్థ్యం శరీరానికి లేకపోతే క్రమేనా మధుమేహంలోకి దించేస్తుంది. మనం తిన్న ఆహారం ద్వారా శరీరానికి అందే అదనపు చక్కెర కాలేయంలో నిల్వ ఉంటుంది. మనం భౌతికంగా శ్రమించినప్పుడు శరీరానికి అవసరమైన శక్తి చక్కెర ద్వారా లభిస్తుంది. అంటే, కాలేయంలో ఉండే చక్కెర శరీరానికి అందుతుంది. అయితే, కాలేయం సామర్థ్యాన్ని మించిన చక్కెరలను నిల్వ ఉంచలేదు. అదనంగా ఏర్పడే చక్కెరలను మూత్రం ద్వారా బయటకు పంపేస్తుంది. తరచు మూత్రం వస్తుంటే.. తప్పకుండా అది మధుమేహానికి సూచన అని గుర్తించాలి. నిర్లక్ష్యం చేస్తే.. అది కిడ్నీలు (మూత్ర పిండాలు)పై ప్రభావం చూపుతుంది. శరీరంలో పాంక్రియాస్ అనే అవయవం ఇన్సులిన్ ఉత్పత్తి చేస్తుంది. ఆహారంలో ఉండే చక్కెరను జీర్ణం చేయడంలో దీనిదే కీలకపాత్ర. చక్కెరను గ్లూకోజ్?గా మార్చి నిల్వచేయడం, వివిధ శరీర భాగాలకు పంపించడమూ ఈ పాంక్రియాస్ పని. ఆహారం తింటేనే మన శరీరానికి శక్తి లభిస్తుందనే సంగతి తెలిసిందే. ఆహారం జీర్ణమైనప్పుడు అందులోని చక్కెర గ్లూకోజుగా మారి రక్తంలో కలుస్తుంది. శరీరంలోని ప్రతి కణం జీవించి ఉండేందుకు, శక్తిని పొందేందుకు గ్లూకోజ్ ఎంతో అవసరం. అయితే.. ఇది శరీరానికి సరిపడేంతే ఉండాలి. ఎక్కువగా ఉన్నా, తక్కువగా ఉన్నా సమస్యే. అందుకే, ఆహార నిపుణులు సమతుల్య ఆహారం తీసుకోవాలని చెబుతుంటారు. మనం ఎక్కువ ఆహారాన్ని తినేప్పుడు గ్లూకోజ్ అధిక స్థాయిలో తయారవుతుంది. అది కొవ్వు రూపంలోకి మార్చబడి నిల్వచేయబడుతుంది. ఈ ప్రక్రియ సక్రమంగా జరగాలంటే ఇన్సులిన్ తప్పనిసరి. ఇందుకు కావల్సిన ఇన్సులిన్ క్లోమగ్రంథిలోని లాంగర్ హాన్స్ పుటికల్లో ఉండే బీటా కణాలు ఉత్పత్తి చేస్తాయి. ఇన్సూలిన్ లేకపోతే గ్లూకోజ్ అంతా రక్తంలోనే ఉండిపోయి ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి. శరీరంలో గ్లూకోజ్ స్థాయులు పెరిగిపోవడానికి కారణం.. క్లోమ గ్రంథి ఇన్సూలిన్?ను తగిన స్థాయిలో విడుదల చేయకపోవడమే.

**మధుమేహానికి దారితీసే మరికొన్ని కారణాలు**

కొవ్వు పదార్థాలు ఎక్కువగా ఉండే ఆహారం ఎక్కువగా తీసుకోవడం, శరీరక శ్రమ తగ్గడం వల్ల చాలామంది చిన్న వయస్సులోనే మధుమేహానికి గురవుతున్నారు. సరైన వేళల్లో భోజనం, నిద్ర లేకపోవడం మధుమేహానికి దారి తీస్తుంది.

వంశపారంపర్యంగా తల్లిదండ్రులు, వారి ముందు తరాల నుంచి కూడా టైప్-2 మధుమేహం వస్తోంది. వైరస్ ఇన్ఫెక్షన్లు, హార్మోన్ల అసమతుల్యత వల్ల కూడా మధుమేహం రావచ్చు.

మధుమేహం మొత్తం మూడు రాకలు. టైప్-1, టైప్-2 ముఖ్యమైనది. గర్భధారణ సమయంలో వచ్చే మధుమేహాన్ని 'గెస్టేషనల్' అంటారు.

బాల్యం నుంచే సంక్రమించే మధుమేహాన్ని టైప్-1 డయబెటీస్ అంటారు.

టైప్-1 డయాబెటిస్ సోకితే జీవితాంతం ఇన్సులిన్ తీసుకోవాలి.

**ఈ లక్షణాలు కనిపిస్తే.. వైద్యులను సంప్రదించండి**

తరచూ మూత్రం రావడం.

దాహం ఎక్కువగా వేస్తుంది. గొంతు ఎండిపోతున్నట్లు ఉంటుంది.

అకారణంగా బరువు తగ్గడం, బాగా నీరసం.

చూపు మందగిస్తుంది.

పంటి చిగుళ్లలో ఇన్ఫెక్షన్లు వస్తాయి.

శరీరంపై గాయాలు త్వరగా మానవు.

అతిగా ఆకలి వేస్తుంది.

కాళ్లలో స్పర్శ తగ్గుతుంది.

కొంతమందికి కాళ్లు తిమ్మిర్లు ఎక్కుతాయి.

రక్తంలో చక్కెరల స్థాయులు నిర్ధారిత మోతాదుకు మించి పెరిగితే మధుమేహం ఉన్నట్లే.

కొందరిలో తరచూ ఆయాసం, వాంతులు, విరేచనాలు, చర్మం, మర్మాయవయాల వద్ద ఇన్ఫెక్షన్లు కనిపించవచ్చు.

వృషణాలలో దురద. అంగంలో మంటగా ఉండటం

శృంగార కోరికలు సన్నగిల్లడం

చర్మం ముడత పడటం.

టైప్-2 డయాబెటిస్ తొలిదశలో గుర్తించడం కష్టం. రక్త నాళాలు, మూత్రపిండాలు, గుండె సమస్యలు వచ్చిన తర్వాతే ఎక్కువ మంది గుర్తిస్తారు. రక్తంలో గ్లూకోజ్ స్థాయి పరగడపున (రాత్రి భోజనం చేసిన ఎనిమిది గంటల తర్వాత) చేసే రక్త పరీక్షల్లో 100 మిల్లీగ్రాముల లోపు ఉంటే మధుమేహం లేనట్లే.

126 మిల్లీ గ్రాముల కంటే ఎక్కువగా ఉంటే మధుమేహం ఉన్నట్లే.

? భోజనం చేసిన తర్వాత చేసే రక్త పరీక్షలో గ్లూకోజ్ స్థాయి 140 మిల్లీగ్రాముల నుంచి 200 మిల్లీ గ్రాములు లోపు ఉంటుంది.

# ముఖాన్ని చక్కగా క్లీన్ చేసుకోవాలంటే..



ముఖాన్ని క్లీన్ చేయాలంటే ప్రతీసారి మనం ఫేష్?వాష్ వాడుతుంటాం. అయితే, ఫేస్‌వాష్, సోప్ వాడిన ప్రతీసారి స్కిన్ మొత్తం క్లీన్ అవ్వదు. మరో టిప్ కూడా ఫాలో అవ్వాలి. అదే స్కిన్?ని చక్కగా క్లెన్స్ చేయాలి. అది ఫేష్?వాష్?తోనే కాకుండా ఇంట్లోని పదార్థాలను వాడి కూడా చేయొచ్చు. అలాంటి ఓ చక్కని పదార్థం గురించి డాక్టర్ సుభాష్ చెబుతున్నారు. అదేంటంటే ఫేస్‌ని క్లీన్ చేయడమనేది చాలా ముఖ్యం. ఎందుకంటే రోజంతా బయటికి వెళ్లినప్పుడు ముఖంపై ఉన్న రంధ్రాల్లో దుమ్ము, చెమట పేరుకుపోయి ఫేస్ మొత్తం డల్‌గా మారుతుంది. రోజులు పెరిగేకొద్దీ దీని వల్ల స్కిన్ గ్లో తగ్గుతుంది. కాబట్టి, అలాంటప్పుడు ఎక్కువగా ఫేస్‌వాష్, క్లెన్సర్స్ వాడతారు. అవన్నీ కూడా కెమికల్స్‌తో నిండిన ప్రోడక్ట్స్. వీటిని వాడడం వల్ల ఇన్‌స్టంట్‌గా రిజల్ట్ కనిపించినప్పటికీ సైడ్ ఎఫెక్ట్స్ ఉంటాయి. అలాంటి సైడ్ ఎఫెక్ట్స్ లేని ఓ టిప్ గురించి డాక్టర్ సుభాష్ గోయల్ చెబుతున్నారు. దీనిని ఫాలో అవ్వడం వల్ల సహజంగానే స్కిన్ గ్లో అవుతుంది. దానికోసం చక్కగా ఇంట్లోని పాలని వాడొచ్చు. దీనిని ఎలా వాడాలో తెలుసుకుందాం.

ముఖాన్ని రోజుకి రెండుసార్లు పాలతో క్లీన్ చేసుకోవడం మంచిది. దీనికోసం పాలలో దూదిని ముంచి ముఖాన్ని క్లీన్ చేయండి. దీని వల్ల ముఖంపై ఉన్న మురికి, ధూళి మొత్తం పోతుంది. దీంతో స్కిన్ టెక్చర్ కూడా ఇంప్రూవ్ అవుతుంది.

పాలు మన స్కిన్‌పై సహజ మాయిశ్చర్‌లా పనిచేస్తాయి. స్కిన్ డ్రైగా ఉంటే ప్రతిరోజూ పాలతో ముఖాన్ని క్లీన్ చేయొచ్చు. దీంతో స్కిన్ హైడ్రేట్ అవుతుంది. సహజంగా మెరుస్తుంది. దీనిలో ఎలాంటి పదార్థాలు యాడ్ చేయం కాబట్టి, ఏ సమస్యలు కూడా ఉండవు. కాబట్టి, పాలని వాడొచ్చు.

పాలతో క్లీన్ చేయడం వల్ల మురికి మొత్తం పోయి చనిపోయిన చర్మ కణాలు తొలగిపోతాయి. దీని వల్ల స్కిన్ గ్లో అండ్ సాఫ్ట్?గా మారుతుంది. పాలలో లాక్టిక్ యాసిడ్ ఉంటుంది. ఇది స్కిన్?ని అందంగా మెరిపించేలా చేస్తుంది. స్కిన్ మెరవడానికి ఈ టిప్ బాగా హెల్ప్ చేస్తుంది.

కొంతమందికి ముఖంపై మొటిమలు మచ్చలు పెరుగుతాయి. అలాంటి వారు పాలని వాడడం వల్ల చాలా వరకూ మచ్చలు తగ్గుతాయి. ఇది మచ్చల్ని తగ్గించి స్కిన్ మొత్తం ఈవెన్ టోన్?గా మారడానికి హెల్ప్ చేస్తుంది. రెగ్యులర్?గా వాడితే మీకే తేడా కనిపిస్తుంది. కాబట్టి, ఈ విషయాన్ని అసలే మరువొద్దు.

కొంతమంది స్కిన్ కోసం రకరకాల క్లెన్సింగ్ మిల్క్, క్లెన్సర్స్ వాడుతుంటారు. అవి అందరికీ అందుబాటులో ఉండకపోవడం, పడకపోవడం వంటి సమస్యలు ఉంటాయి. అలాంటి వారు ఇప్పుడు చెప్పినట్లుగా పాలని వాడితే చాలా వరకూ రిజల్ట్ స్కిన్ కూడా మెరుస్తుంది. కాబట్టి, ఇంట్లోని పాలతో ఇన్ని లాభాలున్నప్పుడు రెగ్యులర్?గా అప్లై చేసి మీ స్కిన్ ప్రాబ్లమ్స్?ని దూరం చేసుకోండి.



# అడ్డతీగల మండలంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**అడ్డతీగల, పతాకం న్యూస్:** మోడల్ ప్రైమరీ స్కూల్ అడ్డతీగల లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు .ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి.పి శ్రీనివాసరావు పాల్గొని గణతంత్ర దినోత్సవం గొప్పతనం దీనిని సాధించుటకు ఎంతోమంది అమరవీరులు ప్రాణాలను, ఆస్తులను త్యాగం చేశారని వారి ద్వారా మనకు ఈ స్వేచ్ఛ లభించిందని తెలియజేశారు. ప్రతి ఒక్కరు దేశం పట్ల గౌరవం, వృత్తి పట్ల ఆసక్తి కలిగి ఉండాలని విద్యార్థులు చిన్నప్పుడు నుంచి ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకోవాలని దేశభక్తి కలిగి ఉండాలని తెలియజేశారు. గణతంత్ర దినోత్సవం ద్వారా ఐక్యత, సమానత్వం, న్యాయము,పరిపాలన, సార్వభౌమాధికారం మొదలైన అంశాలు దేశ పౌరులు అందరికీ లభించాయని తెలియజేశారు.విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అడ్డతీగల లో జరిగిన కార్యక్రమాలలో ఎంఈఓ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ రాజు, కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు.కే చిన్నారావు, గంగాభవాని , సన్నారత్నం విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. గొండోలు సచివాలయం లో 77వ గణతంత్ర దినోత్సవం జెండా పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భీముడుపాకలు, బొడ్లంక, గొండోలు, పంచాయతీల నుండి పంచాయతీ కార్యదర్శులు హరి ప్రసాద్, అశోక్ కుమార్, లక్ష్మణరావు జెండా ఆవిష్కరించారు. పలువురు గణతంత్ర దినోత్సవ గురించి మాట్లాడటం జరిగింది .ఈ కార్యక్రమంలో మూడు పంచాయతీల సర్పంచులు కె రామిరెడ్డి, బి రాఘవ, ఎన్ రాఘవ, పిసా ఉపాధ్యక్షులు ఎస్ శ్రీనుబాబు,కూటమి నాయకులు రాఘవ , నిశాంత్, శ్రీను,వీర్రాజు, నాగమణి, రాంబాబు సచివాలయం సిబ్బంది డిజిటల్ అసిస్టెంట్, వెటర్నరీ అసిస్టెంట్, ఇంజనీరింగ్ అసిస్టెంట్, వెల్ఫేర్,మహిళాపోలీసు, తదితరులు పాల్గొన్నారు. అడ్డతీగల గవర్నమెంట్ హాస్పటల్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో గణతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా డాక్టర్ ప్రసన్న దేవి మాట్లాడుతూ ఈ గొప్పతనం దీనిని సాధించుటకు ఎంతోమంది అమరవీరులు ప్రాణత్యాగం చేశారని ఇప్పుడు మనకు స్వేచ్ఛ లభించిందని తెలిపారు.

# కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పూర్వోదయం పథకంతో ఉత్తరాంధ్ర సస్యశ్యామలం!



**చీపురుపల్లి, పతాకం న్యూస్:** సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయడం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పూర్వోదయం పథకంతో ఉత్తరాంధ్ర సస్యశ్యామలం కానుంది. ముఖ్యంగా ఉమ్మడి విజయనగరం జిల్లా పరిధిలోని కొన్ని ముఖ్యమైన ప్రాజెక్టులకు కేంద్రం నుంచి సుమారు రూ.3,962 కోట్లు మంజూరు కానున్నాయి. దీంతో జిల్లాలో చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న నాలుగు ప్రధాన ప్రాజెక్టులకు మోక్షం కలగనుంది. ఈ నిధుల కోసం అధికారులు చర్యలు చేపట్టారు. వీటికి సంబంధించిన ప్రతిపాదనలను తయారు చేశారు. ఆర్థిక శాఖ నుంచి క్లియరెన్స్ పూర్తి చేసుకొని, ముఖ్యమంత్రి అంగీకారం తెలిపితే, కొద్ది నెలల్లోనే కేంద్రం నుంచి నిధులు విడుదల కానున్నాయి. జిల్లాతో పాటు శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాలకు సాగు, తాగు నీటిని అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్న ఉత్తరాంధ్ర సుజల స్రవంతి, తోటపల్లి, తారకరామతీర్థ సాగర్?, గజపతినగరం బ్రాంచి కెనాల్? పనులను ఈ పథకం కింద పూర్తి చేయడం కోసం అధికారులు ప్రతిపాదనల్ని తయారు చేశారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టు పూర్తయితే జిల్లాలో 3.94 లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగు నీరు అందనుంది. మూడు జిల్లాల్లోని 1,280 గ్రామాల్లో 30 లక్షల మందికి తాగు నీరు కూడా ఈ ప్రాజెక్టు నుంచి సరఫరా కానుంది. ఈ ప్రాజెక్టును పూర్తి చేయడానికి రూ.2,672 కోట్లు అవసరమవుతాయని, అధికారులు ప్రతిపాదనలు తయారు చేశారు. అదే విధంగా 60 ఎకరాల స్థిరీకరణతో పాటు కొత్తగా 1.24 లక్షల ఎకరాలకు సాగు నీరందించే తోటపల్లి ప్రాజెక్టు పనులు గత ఐదేళ్లుగా పడకేశాయి. కుడి ప్రధాన కాలువ పరిధిలో ఉన్న పిల్ల కాలువల తవ్వకం, ప్రధాన కాలువలకు లైనింగ్?, ఇతర చిన్నపాటి పెండింగ్? పనులకు సబంధించిన భూ సేకరణ తదితర పనుల కోసం దాదాపు రూ.263 కోట్లు ప్రభుత్వం మంజూరు చేయాల్సి ఉంది. తోటపల్లి కుడి ప్రధాన కాలువకు అనుసంధానంగా చీపురుపల్లి వద్ద తవ్విన గజపతినగరం బ్రాంచి కెనాల్‌పనులు కూడా ప్రారంభ దశలోనే నిలిచిపోయాయి.

నాగావళి జలాలను కుడి ప్రధాన కాలువ ద్వారా చీపురుపల్లి మీదుగా గజపతినగరం తరలించాలని 2009లో అప్పటి కాంగ్రెస్? ప్రభుత్వం ప్రత్యేకంగా జీవో విడుదల చేసి, డీపీఆర్ సిద్ధం చేసింది. అయితే, అనంతరం అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు ఈ పనులకు చిల్లి గవ్వ కూడా కేటాయించకపోవడంతో గజపతినగరం కెనాల్ పనులు చీపురుపల్లి సమీపంలోనే నిలిచిపోయాయి. ఇప్పుడు దీన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ ప్రాజెక్టుగా గుర్తించి, నిధుల విడుదలకు ప్రతిపాదనలు సిద్ధం చేసింది. దీంతో గజపతినగరం ప్రాంతంలోని 15 వేల ఎకరాల భూములకు సాగు నీరందించేందుకు మార్గం సుగమం కానుంది. అదే విధంగా గుర్ల మండలంలోని ఆనందపురం గ్రామానికి సమీపంలో నిర్మించిన తారకరామతీర్థ రిజర్వాయర్ గత 18 సంవత్సరాలుగా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా పడి ఉంది. ఈ ప్రాజెక్టు పూర్తయితే నెల్లిమర్ల నియోజకవర్గంలోని 8,172 ఎకరాల స్థిరీకరణతో పాటు కొత్తగా 16 వేల ఎకరాలకు సాగు నీరందనుంది. ఈ ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వ ప్రవేశపెట్టిన పూర్వోదయం పథకంతో మోక్షం కలగనుంది. ఈ పథకం ద్వారా నిధులను రప్పించాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించింది. సకాలంలో నిధులు చేరితే రానున్న రెండేళ్లలో పెండింగ్? ప్రాజెక్టులన్నీ పూర్తయి జిల్లాలోని భూములు సస్యశ్యామలం కానున్నాయి.




# మూడో టీ20లో న్యూజిలాండ్‌పై టీమిండియా ఘన విజయం.. సిరీస్ కైవసం



న్యూజిలాండ్‌తో జరిగిన మూడో టి20లోనూ టీమిండియా ఘన విజయం సాధించి టి20 సిరీస్‌ను కైవసం చేసుకుంది. 154 పరుగుల ఛేదనలో భాగంగా ఓపెనర్ అభిషేక్ శర్మ 14బంతుల్లో 5ఫోర్లు, 4సిక్సర్లు సాయంతో 51 పరుగులుకి తోడు కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ (57నాటౌట్ 26బంతుల్లో 6ఫోర్లు, 3సిక్సర్లు) అర్ధసెంచరీలతో రాణించారు. అభిషేక్ శర్మ( 68నాటౌట్; 20బంతుల్లో 7ఫోర్లు, 5సిక్సర్లు) మరో వికెట్‌ను పడకుండా మ్యాచ్‌ను ముగించారు. తొలుత సంజు శాంసన్ తొలి బంతికే ఔట్ కాగా.. ఇషాన్ కిషన్(28) ఫర్వాలేదనిపించారు. దీంతో న్యూజిలాండ్ నిర్దేశించిన లక్ష్యాన్ని టీమిండియా కేవలం 10 ఓవర్లలోనే సునాయాసంగా ఛేదించింది. న్యూజిలాండ్ బౌలర్లు ఇష్ సోఢీ, హెన్రీకి ఒక్కో వికెట్ దక్కాయి. అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన న్యూజిలాండ్‌ను భారత బౌలర్లు కట్టడి చేశారు. భారీస్కోర్‌తో సిరీస్ కాపాడుకోవాలనుకున్న వారి ప్రయత్నాలకు గండికొడుతూ.. వికెట్ల వేటతో ఒత్తిడి పెంచారు. జస్ప్రీత్ బుమ్రా(3/17), రవి బిష్ణోయ్ (2/18)స్పిన్ మ్యాజిక్ తోడవ్వగా.. కివీస్ హిట్టర్లు తడబడ్డారు. పవర్?ప్లలోనే 3 వికెట్లు కోల్పోయిన జట్టును గ్లెన్ ఫిలిప్స్(48), మార్ఛ్ చాప్‌మన్(32), కెప్టెన్ మిచెల్ సాంట్నర్(27) ఆదుకున్నారు. వీరి మెరుపులతో కోలుకున్న బ్లాక్‌క్యాప్స్ పోరాడగలిగే స్కోర్ చేయగలిగింది. అర్ధ శతకానికి చేరువైన ఫిలిప్స్‌ను బిష్ణోరు పెవిలియన్ చేర్చగా.. జేమీసన్(3)ను బుమ్రా బౌల్డ్ చేశాడు. ఓవైపు వికెట్లు పడుతున్నా కెప్టెన్ మిచెల్? సాంట్నర్ మాత్రం బౌండరీలతో అలరించాడు. దీంతో న్యూజిలాండ్ జట్టు నిర్ణీత ఓవర్లు ముగిసేసరికి 9 వికెట్ల నష్టానికి 153 పరుగులు చేసింది. ప్లేయర్? ది మ్యాచ్ జస్ప్రీత్ బుమ్రాకు దక్కింది. దీంతో ఐదు టి20ల సిరీస్‌ను భారతజట్టు 3-0తో చేజిక్కించుకోగా.. నాల్గో టి20 విశాఖపట్నం వేదికగా బుధవారం జరగనుంది.

ఇండియా ఇన్నింగ్స్: సంజు శాంసన్ (బి)హెన్రీ 0, అభిషేక్ శర్మ (నాటౌట్) 68, ఇషాన్ కిషన్ (సి)ఛాప్మన్ (బి)ఇష్ సోఢీ 28, సూర్యకుమార్ యాదవ్? (నాటౌట్) 57, అదనం 2. (10ఓవర్లలో 2వికెట్ల నష్టానికి) 155పరుగులు. వికెట్ల పతనం: 1/0, 2/53 బౌలింగ్?: హెన్రీ 2-0-28-1, డఫీ 2-0-38-0, జేమీసన్ 1-0-17-0, ఇష్ సోఢీ 2-0-28-1, సాంట్నర్ 2-0-26-0.

# సంజు శాంసన్‌కు భరోసా ఇవ్వాలి: రహానే



భారత ప్రపంచ కప్ జట్టులో చోటు గురించి సంజూ శాంసన్‌కు కోచ్, కెప్టెన్ భరోసా ఇవ్వాలని భారత టెస్ట్ జట్టు మాజీ కెప్టెన్ అజింక్య రహానే అభిప్రాయపడ్డాడు. సంజూ శాంసన్ న్యూజిలాండ్‌తో జరిగిన టీ20 సిరీస్‌లో ఆశించిన స్థాయిలో రాణించలేదు. వరుసగా మూడు టీ20 మ్యాచ్?ల్లో కలిపి కేవలం 16 పరుగులు మాత్రమే చేశాడు. గౌహతిలో జరిగిన టీ20 మ్యాచ్?లో డకౌట్ అయ్యాడు. ఈ నేపథ్యంలో రహానే కొన్ని కీలక సూచనలు చేశాడు. సంజూ శాంసన్ పరుగులు చేయడంలో ఇబ్బంది పడుతున్నాడని పేర్కొన్నాడు. సంజూ శాంసన్ ఉత్తమ ప్రదర్శన కనబరచాలంటే కెప్టెన్, మేనేజ్‌మెంట్ పాత్ర ఎంతో ముఖ్యమని రహానే అన్నాడు. అభిషేక్ శర్మలా దూకుడుగా ఆడటానికి ప్రయత్నించి సంజూ శాంసన్ ఒత్తిడికి గురవుతున్నాడని అభిప్రాయపడ్డాడు. ప్రపంచ కప్ జట్టులో ఉంటావని కోచ్ గౌతమ్ గంభీర్ సంజూకు భరోసా ఇవ్వాలని సూచించాడు. ఇది సంజుకు అండగా నిలవాల్సిన సమయమని అన్నాడు. జట్టులో స్థానానికి ఎలాంటి ఢోకా లేదని చెప్పడం ద్వారా అతనిలో ఉన్న ఆందోళనను తొలగించాలని సూచించాడు. అభిషేక్ శర్మ మరోవైపు వేగంగా పరుగులు చేస్తుండటంతో, తాను కూడా అలాగే చేయాలని భావించి సంజూ ఒత్తిడికి లోనవుతున్నాడని రహానే తెలిపాడు. సంజు తనపై తాను నమ్మకం కోల్పోకూడదని, తనదైన శైలిలో ఆడాలని సూచించాడు. కాగా, సంజూ శాంసన్?కు ఇషాన్ కిషన్ నుంచి గట్టి పోటీ ఎదురవుతోంది.




# ఒక వ్యక్తితో డేటింగ్‌లో ఉన్నా: ఈషా రెబ్బా



టాలీవుడ్ హీరోయిన్ ఈషా రెబ్బా, దర్శకుడు, నటుడు తరుణ్ భాస్కర్ మధ్య ప్రేమ, పెళ్లి రూమర్స్ గత కొన్ని నెలలుగా ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారాయి. వీరిద్దరు డేటింగ్‌లో ఉన్నారని, త్వరలోనే పెళ్లి చేసుకోబోతున్నారని సోషల్ మీడియాలో, మీడియా వర్గాల్లో జోరుగా ప్రచారం జరుగుతోంది. గత దీపావళి పండుగా సందర్భంగా వీరు ఫ్రెండ్స్‌తో కలిసి సెలబ్రేట్ చేసుకున్న ఫొటోలు వైరల్ కావడంతో ఈ రూమర్స్ మరింత ఊపందుకున్నాయి. ఈ నేపథ్యంలో, ఈషా తనపై వస్తున్న వార్తలపై స్పందించింది.

ఈషా హీరోయిన్‌గా, తరుణ్ భాస్కర్ హీరోగా నటించిన కొత్త చిత్రం 'ఓం శాంతి శాంతి శాంతిః' ఈ నెల 30న విడుదలకు సిద్ధమవుతోంది. ఈ మూవీ ప్రమోషన్స్ జోరుగా సాగుతున్నాయి. ప్రమోషన్స్ సందర్భంగా ఈషా మాట్లాడుతూ, ఈ రూమర్స్ పై స్పందించింది. "జరుగుతున్న ప్రచారం నిజం కాదు" అని ఆమె స్పష్టం చేసింది. తన తండ్రి కూడా ఈ వార్తలు చూసి "పెళ్లెప్పుడు?" అని అడిగారని చెప్పింది.

అయితే, తాను ఒక వ్యక్తితో డేటింగ్ లో ఉన్నానని తెలిపింది. కానీ, అది ఇంకా ప్రారంభ దశలోనే ఉందని చెప్పింది. అయితే, ఆ వ్యక్తి తరుణ్ భాస్కరా? కాదా? అన్నది మాత్రం స్పష్టం చేయలేదు.

# అనిల్ రావిపూడికి స్పోర్ట్ కారు గిఫ్ట్‌గా ఇచ్చిన చిరంజీవి



మెగాస్టార్ చిరంజీవి తన చిత్ర దర్శకుడు అనిల్ రవిపూడికి ఓ విలువైన బహుమతి ఇచ్చి సర్‌ప్రైజ్ చేశారు. ఇటీవల వీరిద్దరి కాంబినేషన్‌లో వచ్చిన 'మన శంకరవర ప్రసాద్' సినిమా ఇండస్ట్రీ హిట్?గా నిలిచిన సందర్భంగా, అనిల్‌కు చిరంజీవి సరికొత్త రేంజ్ రోవర్ స్పోర్ట్ కారును బహూకరించారు.

సంక్రాంతికి విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద సంచలన విజయం సాధించింది. ప్రపంచవ్యాప్తంగా రూ.292 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టి, తెలుగు సినీ పరిశ్రమలో ఆల్-టైమ్ బ్లాక్‌బస్టర్‌గా, చిరంజీవి కెరీర్?లోనే అతిపెద్ద హిట్‌గా నిలిచింది. ఈ భారీ విజయాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన సెలబ్రేషన్ నైట్?లో చిరంజీవి ఈ సర్?ప్రైజ్ గిఫ్ట్?ను అనిల్ రవిపూడికి అందించారు. గతంలో అనిల్ రవిపూడి పుట్టినరోజు సందర్భంగా కూడా చిరంజీవి ఓ ఖరీదైన వాచ్?ను బహుమతిగా ఇచ్చిన విషయం తెలిసిందే. ఇప్పుడు సినిమా బ్లాక్?బస్టర్ కావడంతో ఏకంగా లగ్జరీ కారునే బహుమతిగా ఇచ్చి తన ఉదారతను చాటుకున్నారు. చిత్ర పరిశ్రమలో ఇలాంటి ఖరీదైన బహుమతులు అరుదుగా ఉంటాయి. దర్శకుడి ప్రతిభను, సినిమా విజయాన్ని పురస్కరించుకుని చిరంజీవి ఇచ్చిన ఈ మెగా గిఫ్ట్ ప్రస్తుతం ఇండస్ట్రీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది.

# ఫిబ్రవరి 6న "స్కై" ట్రైలర్ విడుదల



మురళీ కృష్ణంరాజు, శృతి శెట్టి, ఆనంద్ ప్రధాన పాత్రల్లో వేలార్ ఎంటర్ టైన్ మెంట్ స్టూడియోస్ బ్యానర్ పై నాగిరెడ్డి గుంటక, శ్రీలక్ష్మి గుంటక, మురళీ కృష్ణంరాజు, పృధ్వీ పెరిచర్ల నిర్మిస్తున్న సినిమా "స్కై". పృధ్వీ పెరిచర్ల దర్శకత్వం వహిస్తున్నారు.

ఈ చిత్రంతో శివ ప్రసాద్ అనే కొత్త మ్యూజిక్ డైరెక్టర్ ఇండస్ట్రీకి పరిచయమవుతున్నారు. "స్కై" సినిమా ఫిబ్రవరి 6న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది.

ఈ రోజు "స్కై" సినిమా ట్రైలర్ రిలీజ్ చేశారు. ఈ ట్రైలర్ ఎలా ఉందో చూస్తే -- ఫ్రెండ్స్ మధ్య జరిగే సరదా సన్నివేశాలతో ట్రైలర్ మొదలవుతుంది. హీరో హీరోయిన్స్ మధ్య పరిచయం ప్రేమగా మారడం, వారి ప్రేమలోని ఎమోషన్ ఆకట్టుకునేలా చిత్రీకరించారు. హీరోయిన్ క్యారెక్టర్ స్ట్రాంగ్ గా డిజైన్ చేసినట్లు ట్రైలర్ తో తెలుస్తోంది. హీరో పర్సనల్ లైఫ్ ఫ్లాష్ బ్యాక్ హార్ట్ టచింగ్‌గా ఉంది. కొన్ని అపార్థాలతో హీరో హీరోయిన్ ప్రేమలోనూ కొన్ని విబేధాలు వస్తాయి. ఈ జంట ఎలా తిరిగి ఒక్కటయ్యారు , హీరో పర్సనల్ లైఫ్ లో తండ్రితో ఉన్న ఫ్లాష్ బ్యాక్ ట్రాజెడీ ఏంటి? అనేది తెరపై చూడాలి.

నటీనటులు: మురళీ కృష్ణంరాజు, శృతి శెట్టి, ఆనంద్ భారతి, రాకేశ్ మాస్టర్, ఎంఎస్, కేవల్ కే మణి బమ్మ, తదితరులు




Edited, Printed, Published & Owned by **LEKKALA SREENU** and Published from D.NO: 4-14/5-201, Revenue Ward NO. 57, Aganampudi, Near Toll Gate, Duvvada, Talarivanipalem,VISAKHAPATNAM, AP-530049 and Printed at **Guddapuvalasa Ramani**, D.No. 18-135/1/1, Opp. Apollo Hospital, Pedagadhili, VISAKHAPATNAM, A.P.-530040. E-mail: Pathakamnews.ap@gmail.com, **Mobile No: 7097975757, Reg No. APTEL/25/A2082**